

# చైతన్యరథం

[illegible]



మోదీ 3.0
తొలి కేబినెట్ భేటీ
[illegible]
4

అన్‌స్టాపబుల్ హీరో బాలయ్య
[illegible]
8

## అసెంబ్లీలో ఎన్డీఏ పక్షనేతగా నేడు చంద్రబాబు ఎన్నిక

- అనంతరం గవర్నర్‌కు లేఖ అందించనున్న కూటమి ఎమ్మెల్యేలు
- రేపు ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

2



## కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు



రామ్మోహన్‌నాయుడికి పౌర విమానయాన శాఖ



పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లు

4

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి చకాచకా ఏర్పాట్లు

- ముఖ్యఅతిథిగా ప్రధాని మోదీ
- కేంద్ర మంత్రులూ హాజరు
- 8 వేల మంది పోలీసులతో భారీ భద్రత
- వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు
- జగన్ ప్రభుత్వ బాధిత కుటుంబాలకు ప్రత్యేక ఆహ్వానం
- లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం

4









[illegible]

# అతనే.. జెండా అజెండా!

### కూటమి గెలుపులో యువనేత లోకేష్ కీలక పాత్ర
### ప్రత్యర్థుల కుట్రలను ఛేదించిన జనహితుడు!

[illegible]

- పూర్తి కథనం 3లో...



ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయం
- లోకేష్
6

ఒడిశా రక్తచరిత్ర రాస్తూనే ఉన్న జగన్: లోకేష్
6

మొక్కు చెల్లించుకున్న పవన్
[illegible]
6

పోలీస్ కస్టడీలో
[illegible]
- [illegible]
6

[illegible]
నేటి సాయంత్రంలోగా పూర్తి కావాలి: ప్రద్యుమ్న
6

[illegible]

## ఒక్కో టీచర్ బదిలీకి రూ.3 నుంచి 6 లక్షలు వసూలు



[illegible]

8

## [illegible]

[illegible]



7

చైతన్యరథం

# అసెంబ్లీలో ఎన్డీఏ పక్షనేతగా నేడు చంద్రబాబు ఎన్నిక

- అనంతరం గవర్నర్‌కు లేఖ అందించనున్న కూటమి ఎమ్మెల్యేలు
- రేపు ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

అమరావతి: ఏపీలో చరిత్రలో నిలిచిపోయే విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు తమ శాసనసభా పక్షనేతగా టీడీపీ అధినేత చంద్రబాబును ఎన్నుకోనున్నారు. ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 175కాగా...కూటమి ప్రభంజనం సృష్టిస్తూ ఏకంగా 164 స్థానాల్లో జయభేరి మోగించింది. టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 స్థానాల్లో గెలిచాయి. ఈ నేపథ్యంలో మంగళవారం (11వ తేదీ) కూటమి తరఫున గెలిచిన 164 మంది ఎమ్మెల్యేలు విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో కూటమి శాసనసభా పక్షనేతగా చంద్రబాబును ఎన్నుకుంటారు. అనంతరం... ఎమ్మెల్యేలు ఆ మేరకు గవర్నర్‌ను కలిసి లేఖ అందజేయనున్నారు. ఈ లాంఛనం ముగిసిన అనంతరం, ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చంద్రబాబును గవర్నర్ ఆహ్వానిస్తారు. గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్‌లో చంద్రబాబు ఈనెల 12న ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

### మంత్రివర్గ కూర్పుపై కసరత్తు

మరోవైపు ఢిల్లీ పర్యటన ముగించుకుని చంద్రబాబు అమరావతి చేరుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం నేపథ్యంలో ఢిల్లీ వెళ్లిన ఆయన... సోమవారం గన్నవరం ఎయిర్ పోర్టుకు వచ్చారు. అక్కడి నుంచి ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. బుధవారం సీఎంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేయనున్నారు.

జిల్లాల వారీగా ఎవరెవరికి అవకాశం కల్పించాలనేదానిపై ముఖ్యనేతలతో ఆయన చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో, మంత్రి పద వుల ఆశావహులు చంద్రబాబు నివాసానికి క్యూ కట్టారు. కూటమిలోని జనసేన, బీజేపీ పార్టీలను కూడా దృష్టిలో ఉంచుకున్న చంద్రబాబు... మంత్రి వర్గ కూర్పుపై తన నివాసంలో సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. అనుభవం, వివిధ సామాజికవర్గాలకు ప్రాధాన్యం తదితర అంశాల ఆధారంగా ఎవరెవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే దానిపై చంద్రబాబు ఓ నిర్ణయానికి రానున్నారు. మంగళవారం నాటికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సెలవుపై టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

- రాష్ట్రం విడిచి వెళ్లరాదని సీఎస్ ఆదేశం

అమరావతి: ధర్మారెడ్డికి ఈనెల 11 నుంచి 17వరకు సెలవు మంజూరు చేస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. సెలవు సమయంలో ధర్మారెడ్డి తిరుమల వదిలి వెళ్లవచ్చు కానీ రాష్ట్రం వదిలి వెళ్లవద్దని స్పష్టం చేశారు. ఈ నెల 12న చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి అదే రోజు రాత్రి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లనున్నారు. ఈలోపే టీటీడీ ఈవో ధర్మారెడ్డికి సెలవుపై వెళ్లనుండటం గమనార్హం. టీటీడీ ఈవోగా ఉంటూనే అధికార పార్టీతో అంటకాగారని ధర్మారెడ్డిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ధర్మారెడ్డి ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు.

# పోలీసుల వైఫల్యమే!

- నిందితులు స్పష్టంగా కనిపిస్తున్నా గుర్తుతెలియని వ్యక్తులుగా కేసులు
- సరైన సెక్షన్లు పెట్టలేదు, ఆధారాలు సేకరించలేదు
- నిందితులెవరో తెలిసినా అరెస్ట్ చేయలేదు
- పోలింగ్ హింసపై సిట్ నివేదికలో వెల్లడి

అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల రోజు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి అడుగడుగునా పోలీసుల వైఫల్యం కనిపించిందని సిట్ స్పష్టం చేసింది. ఎన్నికల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై డీజీపీ కార్యాలయానికి సోమవారం సిట్ పూర్తి నివేదిక సమర్పించింది. 264 పేజీలతో రెండు వాల్యూమ్‌లుగా సిట్ నివేదిక ఉంది. ఈ అల్లర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని సిట్ తుది నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా.. కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు. తుది నివేదికలోని నిర్ఘాంతపోయే కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. హింసాత్మక ఘటనల్లో 37 కేసులు నమోదు చేయగా, ఇప్పటికే 6 కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేసినట్టు వెల్లడించింది. నిందితులకు శిక్ష పడేవరకు ఎస్పీలు, డీఐజీలు పర్యవేక్షించాలని సూచించింది.

సార్వత్రిక ఎన్నికల సమయంలో హింసకు సంబంధించి సిట్ సభ్యులు కీలక అంశాలు గుర్తించారు. పోలింగ్ రోజు తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల బైక్ ర్యాలీలకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ఇరువర్గాల అనుచరులు పెద్దసంఖ్యలో పాల్గొనడంతో పెద్దఎత్తున హింస చెలరేగింది. ఇది సెక్షన్ 144కు విఘాతం కలిగించడమే అని సిట్ రిపోర్టులో పేర్కొంది. తిరుపతి, పల్నాడు జిల్లాల్లో రాజకీయ నాయకుల వాహనాలు, ఆస్తులతోపాటు సామాన్యుల ఆస్తులూ విధ్వంసానికి గురయ్యాయి. పోలీసు వాహనాలను సైతం అల్లరి మూకలు దగ్ధం చేశారు. తద్వారా ప్రజల్లో భయం, అభద్రతా భావం కలిగించే ప్రయత్నం జరిగిందని సిట్ తెలిపింది. ఇదంతా పోలీసుల వైఫల్యమేనని పేర్కొంది.

పల్నాడు జిల్లాలో కేసులు నమోదు నుంచి విచారణ వరకూ పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదని, నిందితులను సరిగా ప్రశ్నించకపోవడం, వారిపై నమోదు చేయాల్సిన సెక్షన్‌లు సరిగా పెట్టకపోవడం హింస కొనసాగింపునకు కారణమైందని తెలిపింది. ఈ కేసుల్లో చాలావరకూ నిందితులను గుర్తు తెలియని వ్యక్తులుగా చూపారని, నిందితులెవరో తెలిసినా నేటి వరకు అరెస్టు చేయలేదని రిపోర్టులో వెల్లడించింది. వీటిలో కొన్ని సంఘటనలు పట్టపగలు, నివాసిత ప్రాంతాల్లో జరిగినా సాక్షులను ప్రశ్నించి ఆధారాలు సేకరించలేదని తెలిపింది.

ఈవీఎంల ధ్వంసం కేసుల్లో నిందితులు కనిపిస్తున్నా.. వారిని గుర్తుతెలియని వ్యక్తులుగా చూపారని వెల్లడించింది. ఈవీఎంలు ధ్వంసం చేసిన కేసుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోందని.. దాన్ని వెంటనే ఎఫ్ఎస్ఎల్‌కు పంపి నిర్ధారించుకోవాలని తెలిపింది.



పోలింగ్ భూతుల్లో ఈవీఎంలు ధ్వంసం జరిగితే పీఆర్వో, బీఎల్వోలు ఫిర్యాదు ఆలస్యంగా ఇచ్చారని, నిజానికి ఫిర్యాదు చేయాల్సిన ప్రిసైడింగ్ ఆఫీసర్ మరింత ఆలస్యం చేశారని పేర్కొంది. గాయపడిన వారి మెడికల్ రిపోర్టులు ఇంతవరకూ సేకరించకపోవడంతో కేసు బలహీనపడే అవకాశం ఉందని సిట్ తన తుది నివేదికలో పేర్కొంది.

# అమరావతికి కొత్తకళ!

- అధికారం మారగానే ప్రజా రాజధానిలో పనులు ప్రారంభం
- వంద జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్
- ఇక నిరాటంకంగా పనులు
- పనులు ఆపేసి, రాజధానిని పాడు పెట్టిన జగన్‌రెడ్డి

*అమరావతి, చైతన్యరథం: ఎన్డీయే కూటమి గెలిచిన వెంటనే అమరావతికి కొత్తకళ వస్తోంది. అమరావతినే ఏకైక రాజధానిగా అభివృద్ధి చేస్తామని.. రాష్ట్ర యువతకు ఉపాధి కేంద్రంగా మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు పనులు కూడా ప్రారంభమయ్యాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయక ముందే అమరావతి ప్రాంతంలో ఐదేళ్లుగా పెరిగిన పిచ్చి మొక్కల్ని తీసేయడం ప్రారంభించారు. దాదాపుగా వంద జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్ ప్రారంభమయింది. 109 కి.మీ నిడివిలోని 6818 ఎకరాల విస్తీర్ణంలో కంపలను రేయింబవళ్లు తొలగిస్తున్నారు. చంద్రబాబు మొదటి విడత పాలనలో రాజధానిగా అమరావతిని ఖరారు చేసి.. భూ సమీకరణ చేసి.. ఎన్జీటీలో పిటిషన్లను అధిగమించి పనులు ప్రారంభించే సరికి చాలా కాలం గడిచిపోయింది.*

*ఈ సారి ఎలాంటి సమస్యలు లేవు. ఇప్పటికే పడిన పునాదుల మీద నిర్మాణాలు చేయడమే మిగిలింది. అందుకే రెండు, మూడేళ్లలో మొత్తం నిర్మాణాలు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. ప్రైవేటు సంస్థలు, కేంద్ర సంస్థలకు కూడా పెద్ద ఎత్తున స్థలాలు కేటాయించారు. వారంతా.. వీలైనంత త్వరగా నిర్మాణాలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా స్పష్టమైన మద్దతు ఉండే అవకాశం ఉండటంతో రెండు, మూడేళ్లలో అమరావతికి ఓ రూపు వస్తుందని.. అభివృద్ధికి హద్దే ఉండదన్న ఓ నమ్మకం బలపడుతోంది.*

*ఏపీ రాజధాని ప్రాంతం అమరావతి గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మూలబడిన విషయం తెలిసిందే. ఒకప్పుడు నిలువెత్తు నిర్మాణాలు.. ఎటు చూసినా సందడి వాతావరణం నెలకొన్న అమరాతి ప్రాంతం జగన్ హయాంలో మాత్రం నిలువునా శిథిలమైపోయింది. జగన్‌రెడ్డి తన సైకో మనస్తత్వంతో అమరావతిపై కక్ష సాధించాడు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని పాడు పెట్టాడు. నిర్మాణంలో ఉన్న భవనాలను, రోడ్లను అలాగే వదిలేశాడు. వైసీపీ మూకలు తెగబడి అమరావతి నిర్మాణ సామగ్రిని దొంగలించుకొని వెళ్లారు. రోడ్లను తవ్వేశారు. ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని కూడా కనీసం ఎప్పటికప్పుడు శుభ్రం చేయకుండా పాడు పెట్టారు. మొత్తం అమరావతిని ఒక చిట్టడివిలా మార్చేశారు. అయితే.. రాష్ట్రంలో ప్రజలు అధికారం మార్పిడి చేయడం తో ఇప్పుడు రాజధానిలో కొత్త కళ కనిపిస్తోంది. ఎటు చూసినా.. పనులు జరుగుతున్నాయి. ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త, అడవిని తలపిస్తున్న చెట్లను కూడా తొలగించారు.*



*మరోవైపు యుద్ధప్రాతిపదికన.. స్మారక నిర్మాణాలను శుభ్రం చేస్తున్నారు. అప్పట్లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని కూడా శుభ్రం చేసి అలంకరిస్తున్నారు. ఇక, రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. అసంపూర్తి నిర్మాణ పనులతో మధ్యలో ఆగిపోయిన వివిధ భవన నిర్మాణాలను పరిశీలించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయుని పాలెం లోని సీఆర్డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. తర్వాత అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయ భవనాలను, ఎంఎల్‌ఏల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవోల నివాసం భవనాలు సముదాయాలను పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు ప్రాంతం తదితర చోట్ల సీఎస్ పరిశీలన చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నారని తెలుస్తోంది. ఇక్కడి రైతులతో అధికారికంగా ఆయన భేటీ అవుతారని అధికార వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా నిర్మాణ పనులను కూడా సాధ్యమైనంత వేగంగా చేపట్టనున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు.. ఇతరత్రా సదుపాయాలను కూడా వచ్చే ఆరు మాసాల్లోనే పూర్తి చేసి.. కోర్టుకు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంది.*

*సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ సోమవారం రాజధాని ప్రాంతంలో పర్యటించారు. జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాజధానిలో తాగునీటి సరఫరా ప్రాజెక్టు నిర్మాణాలను పరిశీలించారు. రాజధాని అవసరాలకు తాగునీటి ఇబ్బంది లేకుండా పనులు చేస్తామన్నారు. జంగిల్ క్లియరెన్స్ తర్వాత రాజధానిలో రహదారులు బాగు చేస్తామన్నారు. చివరి దశలో ఉన్న భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. కాగా సోమవారం రాజధాని శిబిరాలను జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సందర్శించారు. జగన్ ఓటమికి అమరావతి ఉద్యమం కూడా కారణమని అన్నారు. రాజధాని తరలించాలని చూసిన జగన్‌కు జనం బుద్ధి చెప్పారన్నారు. వైసీపీ త్వరలో భూస్థాపితం అవుతుందన్నారు.*

చైతన్యరథం

# అతనే.. జెండా అజెండా!

## కూటమి గెలుపులో యువనేత లోకేష్ కీలక పాత్ర | ప్రత్యర్థుల కుట్రలను ఛేదించిన జనహితుడు!



జీరోనుంచి మొదలైంది లోకేష్ పొలిటికల్ జర్నీ. అతని ధృఢచిత్తమే హీరోయిజానికి చేర్చింది. నాయకుడు తయారవ్వడు. పరిస్థితులే నాయకుడిని తయారు చేస్తాయి. తెలుగుదేశం పార్టీ కోసం లక్షలాదిగా నిలబడిన క్యాడర్ కోసం తానొక్కడుగా నిలబడాలన్న సంకల్ప బలమే -లోకేష్‌ను నాయకుడిని చేసింది. ప్రత్యేర్థుల పన్నాగాలను తిప్పికొడుతూ.. నమ్మి వెంట నడిచిన శ్రేణులను నిలబెట్టుకుంటూ.. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు జెండా, అజెండా అయ్యాడు యువనేత లోకేష్. చదువు, భాష, ఆహారం, ఆహార్యం ఇలా అన్నిటిపైనా దాడి చేసిన వైసీపీని దీటుగా ఎదుర్కొని అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించిన జనజేత -లోకేష్!

అమరావతి (చైతన్య రథం): ఎన్నో అవమానాలు.. మరెన్నో హేళనలు.. అడుగడుగునా జగన్ సర్కారు అరాచకాలకు ఎదురొడ్డి తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు యువనేత నారా లోకేష్. దాదాపు ఏడాదిన్నరపాటు యువగళం పాదయాత్ర,శంఖారావం కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజల్లో ఉండి, వారికి అండగా నిలిచారు. జనం సమస్యలపై గళమెత్తి ప్రజాకంటక ప్రభుత్వాన్ని చీల్చి చెండాడారు. ఫలితంగా 2024 ఎన్నికల ఫలితాల్లో కూటమి తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. తండ్రినుంచి నేర్చుకున్న రాజకీయ పాఠాలకు, తాత ఎన్టీఆర్ నుంచి వారసత్వంగా వచ్చిన దూకుడును జోడించి.. రాక్షస ప్రభుత్వంపై దెబ్బతిన్న బెబ్బులిలా విరుచుకుపడ్డారు. తనపై వచ్చిన విమర్శలకు, హేళనలకు, అవమానాలకు అంతే దీటుగా సమాధానం చెప్పారు. తనని తాను నిరూపించుకుని తెలుగు దేశం పార్టీలో నవశకానికి నాంది పలికారు. టీడీపీ చారిత్రక విజయంలో చెరగని ముద్ర వేసిన లోకేష్... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని అధికారం లోకి తీసుకురావాల్సిన బాధ్యతను స్వచ్ఛందంగా భుజా నికి ఎత్తుకున్న నిబద్ధతగల కార్యదక్షుడు. కీలక సమ యాల్లో పార్టీకి అన్నీ తానై వ్యవహరించి కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నారా లోకేష్ వైసీపీ నుంచి ఎన్నో అవమానాలు పడ్డారు. ఆయన ఎదుగుదలను అడ్డుకునేందుకు ఆయనపై దుష్ప్రచారం చేస్తూ అన్నివిధాలా కుట్రలు పన్నారు. నారా లోకేష్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందే తానేంటో నిరూపించుకున్నారు. పార్టీ కార్యకర్తలకు బీమా, సంక్షేమ పథకాల లబ్దిదారులకు నగదు బదిలీవంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తే తమ ఉనికి ప్రమాదంలో పడుతుందని భయపడిన ప్రత్యర్థులు మానసికంగా దెబ్బతీసే చర్యలకు తెరతీశాయి. ప్రణాళికాబద్ధంగా ఆయనపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఆయన చదువు, భాష, ఆహారం, ఆహార్యం ఇలా అన్నిటిపైనా దాడి చేశారు. అన్నింటినీ దీటుగా ఎదుర్కొని అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించిన దమ్మున్ననేత లోకేష్

### పడిలేచిన కెరటంలా యువనేత పోరాటం

నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజానేతగా ఎదిగారు. తాను ఎదగడమే కాదు.. పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించారు. భవిష్యత్ నాయకుడిగా పార్టీలోను, ప్రజలలోనూ నమ్మకాన్ని కలిగించారు. తండ్రికి తగ్గ తనయుడన్న ప్రశంసలు అందుకున్నారు. అంతేకాదు తండ్రిని మించిన నాయకుడన్న నమ్మకాన్నీ పార్టీ శ్రేణుల్లోనూ, ప్రజా బాహుళ్యంలోనూ కలిగించారు. సమర్థవంతమైన నాయకత్వ పటిమతో ప్రజలకు దగ్గరవ్వడం ద్వారా తాను ఎదగడం మాత్రమే కాదు.. పార్టీని విజయతీరాలకు చేర్చారు. యువగళం పాదయాత్రతో ప్రజలతో మమేకమై, వారి కష్టాలను తెలుసుకుని, కన్నీళ్లు తుడుస్తూ వారిలో భరోసా కల్పించారు. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల్లో ఫలితాలు వచ్చాయి. మండుటెండ, జోరువాన, వణికించే చలిలోనూ ప్రజలమధ్యే నిలిచారు. నెలల తరబడి కుటుంబానికి దూరంగా రోడ్లపైనే ఉన్నారు. రోజూ వేలాదిమంది ప్రజలు, పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి వారి సమస్యలను ఓపిగ్గా వినడం లోకేష్‌ను జనబాహుళ్యానికి దగ్గర చేశాయి. పాదయాత్రను హేళన చేసిన వారినుంచే నాయకుడంటే ఇలా ఉండాలని ప్రశంసలందుకున్నారు. ప్రత్యర్థులు ఎంత భయపెట్టినా, దుష్ప్రచారం చేసినా వెనకడుగు వేయలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో తొలి ప్రయత్నంలో పరాజయం పాలైనా పడిలేచిన కెరటంలా ముందుకు సాగారు. ప్రతికూలతలను దీటుగా ఎదుర్కొని సంక్షోభాల్ని అవకాశంగా మలచుకోవాలన్న తండ్రి మాటల స్ఫూర్తితో ముందుకు సాగారు. ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచారు. తెలుగుదేశం పార్టీకి పెద్దగా అవకాశాలు లేని మంగళగిరి స్థానంలో పరాజయం పాలైనా గత ఐదేళ్లుగా అక్కడే నిలబడి ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారు. పడిలేచిన కెరటంలా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు.

### పదునైన ప్రసంగాలతో రాజకీయ ప్రత్యర్థుల్లో వణుకు

యువగళం పాదయాత్ర సమయంలోనూ, తర్వాత శంఖారావం, యువతతో ముఖాముఖి కార్యక్రమాల్లో పార్టీ వాయిస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో లోకేష్ పూర్తి విజయం సాధించారు. ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థుల అవినీతి, అక్రమాలను తూర్పారబడుతూ దెబ్బతిన్న బెబ్బులి మాదిరి యువనేత చేసిన ఉత్సాహపూరిత ప్రసంగాలు యువతను



ఆకర్షించాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శాసనసభ్యులు యథేచ్ఛగా సాగించిన దోపిడీని వారి గడ్డపైనే ఆధారాలతో సహా ఎండగట్టారు. పుంగనూరు నియోజకవర్గంలో పాదయాత్ర సాగిస్తున్న సమయంలో కొత్తపేటలో నిర్వహించిన బహిరంగసభలో పాపాల పెద్దిరెడ్డీ అంటూ లోకేష్ చేసిన సింహగర్జన రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. పుంగనూరు టీడీపీ కార్యకర్తలను పెద్దిరెడ్డి ప్రోద్భలంతో పోలీసులు అడుగడుగునా ఇబ్బంది పెడుతున్నారు. వారందరి పేర్లు నేను రాసుకున్నా.

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాపాల పెద్దిరెడ్డిని వదిలేది లేదంటూ తొడగొట్టి చేసిన హెచ్చరికలు పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. అదేవిధంగా నెల్లూరులో మహిళలతో జరిగిన 'మహాశక్తితో లోకేష్' కార్యక్రమంలో యువనేత మాట్లాడుతూ 'ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశంపార్టీ విజయదుందుభి మోగిస్తున్న వార్తలతోనే అసాంఘిక శక్తులు రాష్ట్రంనుంచి పరారవుతాయి. అధికారంలోకి వచ్చాక నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను. మహిళలను అవమానించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం. నిర్భయ చట్టాన్ని అమలుచేయడం ద్వారా పటిష్టమైన రక్షణ కల్పిస్తాం' అని యువనేత ఇచ్చిన భరోసా మహిళలకు కొండంత ధైర్యాన్నిచ్చింది. లోకేష్‌లోని పట్టుదల, తెగువను స్ఫూర్తిగా తీసుకున్న యువతలో ఆయనకు అనూహ్యంగా ఫాలోయింగ్ పెరిగింది. సినిమా యాక్టర్లకు మించిన క్రేజ్‌ను సొంతం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 226రోజులపాటు యువనేత పాదయాత్ర చేయగా, ప్రతిరోజూ 2వేలమంది వరకు యువత లోకేష్ సెల్ఫీల కోసం శిబిరాలవద్ద గంటల తరబడి వేచిచూశారు. సుదీర్ఘ పాదయాత్రలో లక్షలాదిమంది యువతీయువకులు ఆయనతో ఫోటోలు దిగారు. నెల్లూరులో ఒకేరోజు 2500మందికి పైగా యువతీ యువకులు లోకేష్‌తో సెల్ఫీలు దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ లోకేష్ చేసిన ఉత్తేజపూరిత ప్రసంగాలు యువతను ఆయన అభిమానులుగా మార్చాయి. రాష్ట్రవ్యాప్తంగా యువతలో లోకేష్ రగిల్చిన చైతన్యమే ఎన్నికల రణరంగంలో తెలుగుదేశం పార్టీ విజయబావుటా ఎగురవేసేలా చేసింది.









లోకేష్‌ని కలిసిన

### ఎమ్మెల్యేలు, నేతలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు సోమవారం ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. భారీ మెజారిటీలతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను లోకేష్ అభినందించారు. ఉండవల్లి నివాసంలో తనని కలవడానికి వచ్చిన కార్యకర్తలను లోకేష్ ఆప్యాయంగా పలకరించి అందరితో ఫోటోలు దిగారు.









## చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు..

# నేటి సాయంత్రంలోగా పూర్తి కావాలి

- అన్ని జిల్లాల్లో లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలి
- వీఐపీల రాకపోకలు, వసతికి పకడ్బందీగా ఏర్పాట్లు
- అన్ని చోట్లా సీసీ కెమెరాలు పెట్టాలి
- ఏర్పాట్లపై సమీక్షించిన కార్యక్రమ రాష్ట్ర సమన్వయాధికారి ప్రద్యుమ్న

విజయవాడ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు మంగళవారం (11వ తేదీ) సాయంత్రంలోగా పూర్తి కావాలని అధికారులను కార్యక్రమ రాష్ట్ర సమన్వయ అధికారి, రాష్ట్ర రవాణా, రహదారులు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్కులో మేధ టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రధాన వేదిక వద్ద అధికారులతో కలసి సోమవారం ప్రద్యుమ్న ఏర్పాట్లు పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లు, ఇంకా చేయాల్సిన పనులపై రాష్ట్ర ఉన్నతాధికారులు వీర పాండ్యన్, రాష్ట్ర హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, పోలీస్ అధికారులు, వివిధ జిల్లాల నుండి విధుల నిర్వహణకై విచ్చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కృష్ణ జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ, తదితరులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారు. ఇందుకోసం ప్రధాన వేదిక, బారికేడింగ్, గ్యాలరీల ఏర్పాటు, పారిశుధ్య ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు.

కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విధుల్లో ఉండే సిబ్బందికి డ్యూటీ పాసులు జారీ చేయాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడంతోపాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే అతిథులకు, ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, ప్రజలకు, మీడియా వారికి పాస్‌లు జారీ చేయాలని, అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు



చేయాలన్నారు. ప్రధాన వేదిక పుష్పాలంకరణ పక్కాగా నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన లేఅవుట్, విమానాశ్రయము, వెటర్నరీ కళాశాల, మేధా టవర్సు, పెట్రోల్ బంకు వద్ద గల పార్కింగ్ ప్రదేశాల నుండి ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను పూర్తి చేయాలన్నారు.

ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రధాన సభ వేదిక వద్దకు రాకపోకలు సాగించేందుకు, గవర్నర్ కాన్వాయికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పకడ్బందీగా ప్రణాళికా బద్దంగా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక తో పాటు వివిధ ప్రయాణ మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు, అన్నిచోట్ల సీసీ టీవీ కెమెరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలన్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ లింక్ ద్వారా అన్ని జిల్లాలలో ప్రజలు వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో కృష్ణ జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణస్వీకారానికి చకాచకా ఏర్పాట్లు

- ముఖ్యఅతిథిగా ప్రధాని మోదీ
- కేంద్ర మంత్రులూ హాజరు
- 8 వేల మంది పోలీసులతో భారీ భద్రత
- వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు
- జగన్ ప్రభుత్వ బాధిత కుటుంబాలకు ప్రత్యేక ఆహ్వానం
- లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం



గన్నవరం, చైతన్యరథం: కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఐటీ పార్క్ సమీపంలోని 14 ఎకరాల స్థలంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఆదేశించిన సంగతి తెలిసిందే. కేసరపల్లిలో సువిశాల విస్తీర్ణంలో ప్రమాణ స్వీకార వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికతోపాటు వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా రెండు భారీ షెడ్లు వేస్తున్నారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు సీఎం, మంత్రివర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు.

### 8 వేల మంది పోలీసులతో భారీ భద్రత

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి 8వేల మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐజీ రవి ప్రకాష్ తెలిపారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సభా ప్రాంగణం చుట్టుపక్కల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో సుమారు 30వరకు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజాము నుంచే జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని, స్థానికులు గమనించాలన్నారు. ఎస్పీజీ అధికారుల సూచనల మేరకు భద్రతా ఏర్పాట్లు, అతిథులు, వీఐపీలు, ప్రజలకోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పటిష్ట బందోబస్తు నడుమ చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు చేస్తున్నట్లు ఐజీ రవి ప్రకాశ్ వివరించారు.

### వీఐపీల కోసం ప్రత్యేక బ్లాక్‌లు

వేదిక నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయి. 80 అడుగుల వెడల్పు 60అడుగుల పొడవు, ఎనిమిది అడుగుల ఎత్తుతో స్టేజి సిద్ధం చేశారు. జర్మన్ హాంగర్స్‌తో భారీ టెంట్‌ను ఏర్పాటుచేశారు. వచ్చే అతిథులు, వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు. వచ్చే అతిధులు, వీఐపీలు కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మెల్యేలు ఎంపీ కుటుంబ సభ్యులకు కోసం ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు చేశారు. స్థల ప్రభావం వల్ల పాసులు ఉన్న వారిని మాత్రమే ఆయా గ్యాలరీల్లోకి అనుమతిస్తారు. కాగా గన్నవరం జాతీయ రహదారిపక్కన, వెటర్నరీ కళాశాల, కేసరపల్లి మేధా టవర్స్ లే ఔట్‌లో ఎంపిక చేసిన పార్కింగ్ ప్రాంతాలను అధికారులు సోమవారం పరిశీలించారు. ప్రముఖులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, న్యాయమూర్తులు, తదితర ప్రముఖులకు పార్కింగ్ స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించారు. స్టేజీ పనులను తిరుపతి జేసీ ధ్యాన్‌చందర్, వైజాగ్ వీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పర్యవేక్షిస్తున్నారు.

### ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ

ఏపీ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. ప్రమాణ స్వీకారానికి మోదీ వస్తున్నారని ఏపీ ప్రభుత్వానికి ప్రధాని కార్యాలయం సమాచారం ఇచ్చింది. మాజీ హెూం మంత్రి అమిత్ షా కూడా వస్తున్నట్టు చంద్రబాబు పేషీకి అధికారులు సమాచారం ఇచ్చారు. పలువురు కేంద్ర మంత్రులు కూడా ప్రమాణస్వీకారానికి వస్తామని చంద్రబాబుకు చెప్పినట్టు సమాచారం. గన్నవరం ఎయిర్ పోర్టులో మొత్తం 12 హెలిప్యాడ్లకు ఏర్పాట్లు చేశారు. ప్రధాని విమానంతో పాటు ఇతరుల విమానాల కోసం కూడా ఎయిర్‌పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేసింది. వర్షాకాలం కావడంతో ఏర్పాట్లలో జాగ్రత్తగా ఉండాలని సీఎస్ నీరబ్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. ఎయిర్‌పోర్టు నుంచి ప్రమాణ స్వీకారోత్సవ వేదికకు వీఐపీల కాన్వాయి వెళ్లే దారిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో ఏర్పాట్లను అంగరంగ వైభవంగా చేస్తున్నారు.

### లక్ష మందికి పైగా హాజరు

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా టీడీపీ అభిమానులు పోటెత్తే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తం లక్షమందికి పైగానే వస్తారని అంచనా వేస్తున్నారు.

ఈ నేపథ్యంలో లక్ష మందికి పైగా సరిపడేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కాఫీలు, టీల నుంచి టిఫిన్‌ల వరకు.. మధ్యాహ్నం భోజనాలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీ నిర్వహించే మహానాడులో విందుకు ప్రత్యేకత ఉంది. అదేవిధంగా ఇప్పుడు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధప్రాంతాల నుంచి వచ్చే వారికి టిఫిన్లతోపాటు.. మధ్యాహ్నం 11 గంటల నుంచి భోజనాలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు లక్ష మందికి భోజనాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అలానే.. ఐసఏర్పాట్లకు కూడా.. ప్రత్యక చర్యలు తీసుకుంటున్నారు.

### జగన్ ప్రభుత్వ బాధితులకు ఆహ్వానం

చంద్రబాబు ప్రమాణస్వీకారానికి జగన్ ప్రభుత్వ బాధితులకు ప్రత్యేక ఆహ్వానం పంపారు. వారి కోసం వేదిక వద్ద ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు. జగన్ ప్రభుత్వం వల్ల ప్రాణాలు కోల్పోయిన, ఇబ్బందులు పడ్డ 104 బాధిత కుటుంబాలకు ఆహ్వానం పంపారు. అబ్దుల్ సలాం, డ్రైవర్ సుబ్రమణ్యం, అమర్‌నాథ్ గౌడ్ కుటుంబం లాంటి మొత్తం 104 బాధిత కుటుంబాలకు ఆహ్వానం పంపారు.





చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### అమరానందం!

[illegible]

# పాపాలే.. శాపాలై..!!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

చైతన్యరథం

# అన్‌స్టాపబుల్ హీరో బాలయ్య

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న పాత్రల్లో నటిస్తూ తెలుగు సినిమా రంగంలో అన్‌స్టాపబుల్ హీరో అనిపించుకున్న అగ్రహీరో అంటూ బాలయ్యపై పొగడ్తలు కురిపిస్తూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా చంద్రబాబు శుభాకాంక్షలు చెప్పారు. "తెలుగు సినిమా రంగంలో అన్ స్టాపబుల్ అనిపించుకున్న అగ్రహీరో.. హిందూపురం శాసనసభ్యులు.. నా ఆత్మీయుడు నందమూరి బాలకృష్ణకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ, రాజకీయ రంగాలలో తిరుగులేని ప్రజాదరణతో నిండు నూరేళ్ళు ఆనంద, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని మనసారా కోరుకుంటున్నాను" అంటూ చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు ఈ ట్వీట్‌ను తెగ వైరల్ చేస్తున్నారు. టీడీపీ అధినేత పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ పలువురు అభిమానులు గతంలో చంద్రబాబుతో బాలయ్య దిగిన ఫొటోల్ని ట్విట్టర్‌లో షేర్ చేస్తున్నారు.

### ముద్దుల బాలా మావయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు: లోకేష్



హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆయన అల్లుడు నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. నా ముద్దుల బాలా మావయ్యకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

### గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు: అచ్చెన్నాయుడు



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా బాలకృష్ణకు ఎక్స్ వేదికగా విషెస్ తెలిపారు. తండ్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అడుగుజాడల్లో నడుస్తూ అటు హిందూపూర్ ఎమ్మెల్యేగా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా, సినిమా హీరోగా ఏది చేసినా సమాజసేవే పరమావధిగా అడుగులు వేస్తూ ప్రజల గుండెల్లో గాడ్ ఆఫ్ మాసెస్‌గా తనదైన ముద్ర వేసుకున్న నటసింహం నందమూరి బాలకృష్ణకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ అచ్చెన్నాయుడు ట్వీట్ చేశారు.

### అన్నింటా విజయాలు సాధించాలి: పురందేశ్వరి



సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన సోదరి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు శుభాకాంక్షలు బ్రదర్! మీ కోరికలన్నీ నెరవేరి, మీరు కలలుగన్న అన్నింటా విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. నీపై ఎల్లప్పుడూ దేవుడి ఆశీర్వాదాలు ఉండాలి అని పురంధేశ్వరి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న పవన్

### నూకాంబిక అమ్మవారికి పూజలు



అనకాపల్లి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ మొక్కు చెల్లించుకున్నారు. పిఠాపురంలో తాను గెలిచి కూటమి అధికారంలోకి వస్తే నూకాంబికా అమ్మవారిని దర్శించుకుంటానని అనకాపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పవన్ చెప్పారు. ఆ నేపథ్యంలో పవన్ సోమవారం అనకాపల్లి పట్టణంలో నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పవన్ రాక సందర్భంగా పెద్దఎత్తున జనసేన కార్యకర్తలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న పవన్ ఆర్భాటం లేకుండా అనకాపల్లి బయలుదేరారు. పార్టీ నేతలను సైతం తనతో రావద్దని ఆయన సూచించారు.

## ఓడినా రక్తచరిత్ర రాస్తూనే ఉన్న జగన్

### మండిపడ్డ నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): వైఎస్ జగన్ ఓడిపోయినా రక్త చరిత్ర రాస్తూనే ఉన్నాడని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లెకి చెందిన టీడీపీ నేత గౌరీనాథ్ చౌదరిని వైసీపీ మూకలతో దారుణంగా హత్య చేయించారని ధ్వజమెత్తారు. వైసీపీ ఫ్యాక్షన్ పాలన వద్దని జనం ఛీకొట్టినా, జగన్ రెడ్డి మాత్రం బాబాయ్‌ని చంపినట్టే జనాన్ని చంపుతూ ఉన్నాడని విమర్శించారు. జగన్ రెడ్డి ఇకనైనా హత్యా రాజకీయాలు ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గౌరీనాథ్ చౌదరి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వైసీపీ ఫ్యాక్షన్ దాడులకు చెక్ పెడతాం, శాంతిభద్రతలు కాపాడుతామని లోకేష్ ఉద్ఘాటించారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయం: బాలకృష్ణ

హిందూపురం: రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమిపై ఎంతో నమ్మకంతో అఖండ విజయం కట్టబెట్టారని, ఆ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని హిందూపురం ఎమ్మెల్యే,సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తన నియోజకవర్గం అభివృద్ధి... సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. హిందూపురంలో స్థానిక టీడీపీ నాయకులు, అభిమానుల మధ్య సోమవారం ఆయన 64వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఆరోగ్య రథాన్ని బాలకృష్ణ పునఃప్రారంభించారు. అనంతరం స్థానిక జేవీఎస్ ప్యాలెస్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. వైకాపా పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. దీంతో పాతికేళ్ల వెనక్కివెళ్లాం. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ప్రజలు తెదేపాకు అఖండ విజయాన్ని అందించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తామన్నారు. హిందూపురానికి పరిశ్రమలు, రింగ్‌రోడ్డు, హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీరు అందించేందుకు కృషి చేస్తా. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందని బాలకృష్ణ అన్నారు.





### అన్న క్యాంటీన్ పున ప్రారంభం

హిందూపురంలో నందమూరి బాలకృష్ణ తన 64వ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌ను పున ప్రారంభించారు. గతంలో 2014వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. 2019లో ఎన్నికలకు కొద్ది నెలలు ముందు రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. అయితే పలు కారణాలతో 2019 ఎన్నికల్లో గెలిచిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిని రద్దు చేసి పేదల నోటిదగ్గర కూడు లాగేసింది. అయితే తాము మళ్లీ అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్ పున ప్రారంభిస్తామని ప్రకటించిన కూటమి... ఇప్పుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మొదటి అన్న క్యాంటీన్‌ని పున ప్రారంభించింది.

ఈ సందర్భంగా అన్నక్యాంటీన్‌లో పేదలకు బాలయ్య స్వయంగా భోజనం వడ్డించారు. తమ అభిమాన నటుడే స్వయంగా భోజనం నోటికి అందించడంతో పలువురు అభిమానులు ఉబ్బితబ్బిబ్బు అయ్యారు.

## టీడీపీ జాతీయ కార్యాలయంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



అమరావతి(చైతన్యరథం): విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు తనయుడు, హిందూపురం ఎమ్మెల్యే, పేదల పెన్నిధి, సేవాతత్పర హృదయుడు నటరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కేక్ కట్ చేసి ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సినీ నిర్మాత, దక్షిణ భారత నిర్మాతల సంఘ అధ్యక్షుడు కాట్రగడ్డ ప్రసాద్‌కు తినిపించారు.

అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ బాలకృష్ణ సేవలను కొనియాడారు. ఎమ్మెల్యేగా బాలకృష్ణ హయాంలో హిందూపురం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజ హితమైన సినిమాలతో బాలకృష్ణ మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ సేవలు చిరస్థాయిగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా కమిషన్ మాజీ అధ్యక్షురాలు నన్నపనేని రాజకుమారి పాల్గొని బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, కాపు మల్లికార్జున యాదవ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాలయ్య జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. బాలయ్య జన్మదినవేడుకల కేక్ కటింగ్‌తో టీడీపీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

చైతన్యరథం

# వైసీపీ సైకోలకు ఐపీసీ సెక్షన్ల పవర్ చూపిస్తాం

## హింస టీడీపీ విధానం కాదని స్పష్టం చేసిన పట్టాభి

- లోకేష్ రెడ్‌బుక్‌లో పేరున్న ఎవరినీ వదలం
- వైసీపీ పాపాలకు చట్టప్రకారమే శిక్ష పడేలా చేస్తాం
- జగన్ సహా వైసీపీ నేతలందరూ జైలుకెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి
- చంద్రబాబుపై, మాపై దాడులు చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా?
- సిగ్గులేకుండా వైసీపీ నేతల నంగనాచి కబుర్లు
- 11సీట్లతో మోకాళ్లపై కూర్చోబెట్టినా వైసీపీ నేతల అరాచకాలు ఆగడంలేదు
- కర్నూలు జిల్లాలో టీడీపీ నేత గిరినాథ్‌ను దారుణంగా హతమార్చారు



అమరావతి(చైతన్యరథం):ప్రజలు మక్కెలు విరగొట్టి 11సీట్లతో మోకాళ్లపై కూర్చోబెట్టినా వైసీపీ పిల్ల సైకోల అరాచకాలు ఆగడం లేదని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిద్ధం చేసిన రెడ్ బుక్ అనేది వాస్తవమని, అందులో పేర్లు నమోదైన వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తామన్నారు. వైసీపీ పిల్ల సైకోలకు ఐపీసీ సెక్షన్ల పవరేంటో చూపిస్తామన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, చట్టం ప్రకారం తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాడులు చేయడం టీడీపీ విధానం కాదని, హింసను చంద్రబాబు ప్రోత్సహించబోరన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు టీడీపీ, కూటమి నేతలు కట్టుబడి ఉన్నారని తెలిపారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు సైకోలుగా ముద్ర వేయించుకున్న వైసీపీ నాయకులు నేడు మీడియా ముందుకు వచ్చి నంగనాచుల్లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ వారిపై దాడులు జరుగుతున్నాయంటూ రకరకాల డ్రామాలు మొదలు పెట్టారు. గత ఐదేళ్లుగా ఎన్నో అరాచకాలకు పాల్పడిన వైసీపీ నేతలు ఏ పాపం తెలియనట్లుగా మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు విస్తుపోతున్నారు. జూన్ 4 నియంత పాలనకు ముగింపు పలికిన రోజు. ఆ రోజు రాష్ట్ర ప్రజలు దీపావళి జరుపుకున్నారు. రాష్ట్ర ప్రజలంతా 'నారా చంద్రబాబు అను నేను' అనే మాటలు వినడానికి ఎదురు చూస్తున్నారు. ఆ రోజున కొన్ని నెలలు ముందుగానే సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని పట్టాభి అన్నారు.

### హింసను ప్రేరేపిస్తున్నది ఎవరు..

జరుగుతున్న వాస్తవాలు గమనిస్తే కర్నూలు జిల్లా బొమ్మిరెడ్డిపల్లిలో టీడీపీ నాయకుడు గిరినాథ్ చౌదరిని అత్యంత కిరాతకంగా నడిరోడ్డుపై వైసీపీ మూకలు హతమార్చారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులు, అనుచరులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఈ దారుణ హత్యకు వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారు. నంగనాచుల్లా మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్న గుడివాడ నాని, పేర్ని నాని ఇప్పుడు ఏం చెబుతారు. హింసను ప్రేరేపిస్తున్నది ఎవరో వైసీపీ నేతలు చెప్పాలి. రాష్ట్రంలో హింసకు కారణం వైసీపీ సైకో మూకలే. ఒక పక్క ప్రజలు 11 సీట్లతో మిమ్మల్ని మోకాళ్లపై కూర్చోబెట్టినా ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా దారుణాలు, హత్యలు, సైకో చేష్టలు కొనసాగిస్తూ.. నంగనాచిలా మాట్లాడుతున్నారు. గవర్నర్ వద్దకు వెళ్లి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటూ సిగ్గులేకుండా విన్నపాలు చేస్తున్నారు. టీడీపీ నేతలను కిరాతకంగా చంపడాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించడం అంటారా? ఐదు సంవత్సరాలు వైసీపీ నేతలు చేసిన పాపాల పర్యవసానమే జూన్ 4 ఫలితం. సిగ్గులేకుండా ఏ ముఖం పెట్టుకుని జనాల్లోకి వస్తున్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా మీకు దక్కలేదు. నిజమైన దేవుడి స్క్రిప్ట్ ఏంటో ఆ భగవంతుడు చూపించాడని పట్టాభి అన్నారు.

### చట్ట ప్రకారమే బుద్ధి చెబుతాం

వైసీపీ ఐదు సంవత్సరాల పరిపాలన ఈ రాష్ట్రానికి ఒక కళంకం. అందుకే 151కి మధ్యలో ఉన్న 5 అంకెను చెరిపేసి కేవలం 11 మాత్రమే ఉంచాడు ఆ భగవంతుడు. టీడీపీ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పార్టీ.. కూటమి పార్టీలు ప్రజాస్వామ్యాన్ని బతికించాయి. అటువంటి మాకు ప్రజాస్వామ్యం గురించి చెప్పే హక్కు వైసీపీ వారికి లేదు. చంద్రబాబు మాకు ఒక క్రమశిక్షణను అలవాటు చేశారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మాకు తొలినుంచీ బోధిస్తున్నారు. వైసీపీ సైకో మూకలు ప్యాంట్లు తడుపుకోవాల్సిన అవసరం లేదు. టీడీపీ తరఫున హామీ ఇస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడా కూడా వైసీపీ వారిపై భౌతిక దాడులు జరగవు. మీ ఇళ్లపై దాడులకు తెగబడరు, మీ కుటుంబ సభ్యులను ఎవరూ భయపెట్టరు. మేము హింసను ప్రేరేపించం. ఆ మార్గం మాది కాదు. కానీ చట్టం, ఐపీసీ సెక్షన్‌ల పవర్ ఏంటో చూపిస్తాం. దాంట్లో ఎక్కడా రాజీ పడం. లోకేష్ రెడ్‌బుక్‌లో నమోదు అయిన వైసీపీ సైకోలు, అవినీతిపరులైన అధికారుల అందరిసంగతి తేలుస్తాం.. చట్టానికి లోబడి గట్టిగా బుద్ధి చెబుతాం. రెడ్ బుక్‌ను రియాల్టీలోకి తెస్తామని పట్టాభి స్పష్టం చేశారు.

### అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా?

దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? మా అందరికి తండ్రిలాంటి వ్యక్తి నారా చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దాడి చేసినప్పుడు, మాచర్లలో బొండా ఉమా, బుద్దా వెంకన్నలపై దాడిచేసినప్పుడు, చంద్రబాబు అమరావతి పర్యటనకు వెళ్లినప్పుడు రాళ్లు, కర్రలతో దాడి చేసి అది వారి భావ ప్రకటన స్వేచ్ఛ అన్నప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా. ఒక బాధ్యత గల ముఖ్యమంత్రిగా దాడులను కట్టడిచేయాల్సిన వ్యక్తి మాకు బీపీలు రావా అన్నప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడికి పోయింది? తోట చంద్రయ్యను అత్యంత కిరాతకంగా పీక కోసి చంపేశారు. కంచర్ల జల్లయ్య, కిరణ్, డాక్టర్ సుధాకర్, అమర్నాథ్, అబ్దుల్ సలాం లాంటి వ్యక్తులను దారుణంగా హతమార్చారు. సెప్టెంబర్ 2022 లో చెన్నుపాటి గాంధీపై దాడి చేసి ఆయన కన్ను పోగొట్టారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం, నందిగామలలో చంద్రబాబుపై రాళ్లతో దాడి చేశారు. మీకు కొమ్ము కాస్తున్న పోలీసులతో గోడలు దూకించి మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడిని అక్రమంగా అరెస్ట్ కొల్లు రవీంద్రపై లేనిపోని నిందలు మోపి ఆయన్ను అరెస్ట్ చేయించారు. మా ఇంటిపై దాడి చేసి నా బిడ్డను భయభ్రాంతులకు గురిచేసి నా ఇంటిని ధ్వంసం చేశారు. నడిరోడ్డులో నా కారును ధ్వంసంచేశారు. నారా లోకేష్ పాదయాత్రపై 22 సార్లు దాడులు చేశారు. అమరావతి రైతులు పాదయాత్ర చేస్తుంటే రాజమండ్రిలో వారిపై పెట్రోల్ పోశారు. కనదుర్గమ్మ దర్శనానికి వెళితే మహిళలపై రక్తం వచ్చేలా దాడులు చేశారు.మా నాయకుడు లోకేష్‌ను కనకదుర్గమ్మ వారధిపై ఐదు గంటల పాటు నిర్బంధించారు. మాజీమంత్రి వివేకా నందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని అదుపులోకి తీసుకోవడానికి వెళితే సీబీఐ అధికారులపై దాడిచేశారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై ఎన్నిసార్లు దాడులు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పల్నాడులో గ్రామాలకు గ్రామాలు ఖాళీచేయించి పారి పోయేలా చేశారు. బాధితుల కోసం మేం గుంటూరులో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఇవాళ మళ్లీ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాకు పాఠాలు చెబుతారా. కౌంటింగ్ రోజు దాదాపు 13చోట్ల దాడులు చేశారు. ఎన్నో అరాచకాలకు పాల్పడిన వైసీపీ నేతలు దేవినేని అవినాష్, కొడాలి నాని, వల్లభనేని వంశీ, పేర్ని నాని, అనిల్‌కుమార్ యాదవ్‌లను ఎవరినీ వదిలిపెట్టం. జగన్‌రెడ్డి సహా రేపు వీళ్లంతా వెళ్లబోయేది జైలుకే. అక్కడ ఉండేందుకు ఇప్పటి నుంచే మానసికంగా సిద్ధం కావాలి. నిజమైన ఐపీఎస్, పోలీసు అధికారులు డ్యూటీలో ఉంటే ఏరకంగా ఉంటుందో చూపిస్తాం. ఎక్కడ దాక్కున్నా ఈడ్చుకొస్తాం.. ఎవరినీ వదిలిపెట్టం. వైసీపీ నేతల పాపాల చిట్టా మొత్తం మా దగ్గర ఉంది. అన్నీ బయటకు తీసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టాభి స్పష్టం చేశారు.

### పోలీసులపై దాడులు మరిచారా?

పోలీసులు చర్యలు తీసుకోవడంలేదని వైసీపీ నేతలు తప్పుబడుతున్నారు. పోలీసుల పట్ల వైసీపీ నేతలు చేసిన దుర్మార్గాలను మర్చిపోయారా? చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు పోలీస్ కానిస్టేబుల్‌ను గుద్ది చంపారు. నంద్యాలలో పోలీసు అధికారి గూడూరు నరేంద్రకుమార్‌ను అత్యంత దారుణంగా చంపేశారు. కృష్ణాజిల్లా పమిడిముక్కలలో మట్టితవ్వకాలను అడ్డుకున్న పోలీసులపై అక్కడ ఉన్న వైసీపీ సర్పంచ్ దాడి చేస్తే కానిస్టేబుల్ బాలకృష్ణ తల పగిలింది. వైసీపీ ఎంపీగా ఉన్న నందిగం సురేష్.. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దౌర్జన్యం చేసి అక్కడ ఫర్నీచర్ ధ్వంసం చేశారు. సీదిరి అప్పలరాజు..జనం అందరి ముందే పోలీసులను దుర్భాషలాడారు. కుప్పం నియోజకవర్గంలో సీఐ సాధిక్‌పై వైసీపీ నేతలు దాడి చేశారు? విశాఖలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ ఆఫీసుపై దాడి జరిగినప్పుడు అడ్డుకున్న పోలీసులపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఇవన్నీ మర్చిపోయి పోలీసుల గౌరవం గురించి, పోలీసుల మర్యాద గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదని పట్టాభి అన్నారు.

### అందరి లెక్కలు తేలుస్తాం

చంద్రబాబుపాలనలోనే పోలీసులకు నిజమైనస్వేచ్ఛ దొరుకుతుంది. నిజాయితీగల పోలీసులు రొమ్ములు విరుచుకుని డ్యూటీ చేసేది టీడీపీ పాలనలోనే. రాష్ట్రంలో శాంతియుత వాతావరణం కావాలి. ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. చట్టబద్ధంగా వ్యవహరిస్తాం. చట్టం పవరేంటో చూపిస్తాం... సైకో మూకలను ఎవరినీ వదిలిపెట్టకుండా బుద్ధి చెప్పాలని ప్రజలు కోరుకుంటున్నారు. సాక్ష్యాలు సేకరిస్తున్నాం. అందరి లెక్కలు తేలుస్తాం. చంద్రబాబు పాలనలో పెట్టుబడులు వస్తాయి. ప్రజలు సంతోషంగా ఉంటారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీని తీర్చుదిద్దుకుందామని పట్టాభి అన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం గన్నవరం సమీపంలోని కేసరపల్లి గ్రామము వద్ద మేధా టవర్స్ ఐటీ పార్క్ ప్రదేశంలో బుధవారం (12వ తేదీ) జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు ప్రముఖులు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 12వ తేదీ ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ-గన్నవరం మధ్య వాహనాల రాకపోకలకు అసౌకర్యము కలుగకుండా ఉండేలా ట్రాఫిక్ మళిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

విజయవాడ నగరంలో సాధారణ వాహనాలు

విజయవాడ నుండి ఏలూరు, విశాఖపట్నం వైపుకు వెళ్ళు కార్లు, ద్విచక్ర వాహనాలు బెంజ్ సర్కిల్ నుండి కంకిపాడు-పామర్రు-హనుమాన్ జంక్షన్-ఏలూరు వైపునకు పంపిస్తారు.

**విజయవాడ వెలుపల భారీ వాహనాల మళ్ళింపులు:**

విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపునకు వచ్చే వాహనాలు: హనుమాన్ జంక్షన్ వద్ద నుండి నూజివీడు, జి. కొండూరు, ఇబ్రహీంపట్నం (రెండు వైపుల)

విశాఖపట్నం నుండి చెన్నై వైపునకు వచ్చే వాహనాలు: హనుమాన్ జంక్షన్ వద్ద నుండి గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, పెనుమూడి వారధి, రేపల్లె, బాపట్ల, త్రోవగుంట, ఒంగోలు (రెండు వైపుల)

చెన్నై నుండి హైదరాబాద్ వైపునకు వెళ్లే వాహనాలు: మేదరమెట్ల, అద్దంకి, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మిర్యాలగూడెం, నల్గొండ (రెండు వైపుల)

### ఆర్టీసీ బస్సుల మళ్ళింపులు :

విజయవాడ నుండి ఏలూరు వైపునకు వెళ్లే బస్సులు: ఆర్టీసీ బస్టాండ్, పోలీసు కంట్రోల్ రూమ్ జంక్షన్, ఏలూరు రోడ్, హోటల్ స్వర్ణ పాలెస్, చుట్టుగుంట, గుణదల , రామవరప్పాడు రింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, నున్న బైపాస్, నూజివీడు, హనుమాన్ జంక్షన్ మీదుగా ఏలూరు వైపునకు వెళ్లాలి.

విజయవాడ...రామవరప్పాడు రింగ్ నుండి గన్నవరం వైపునకు ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లే వాహనాలు, అంబులెన్సులు, అత్యవసర ఆరోగ్య చికిత్స వాహనాలు తప్ప ఇతర వాహనములు అనుమతించబడవు. పాసులు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.

ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు సాధ్యమైనంత కనీస స్థాయిలో ఉండేందుకు ఈ ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను చేపట్టినట్లు తెలిపారు.




# త్వరలోనే వైసీపీ భూస్థాపితం

- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి
- వైసీపీ వాళ్లను బీజేపీలో చేర్చుకోబోమని స్పష్టీకరణ

అమరావతి: వైసీపీలో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని కడప జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో రైతుల ఉద్యమ శిబిరాలను సోమవారం ఆదినారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో ఎవరూ మిగలరన్నారు. ఆ పార్టీ భూస్థాపితం కావటం ఖాయమన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీలో చేరాలని చూస్తున్నారని తెలిపారు. అయితే, వైసీపీ వాళ్లను బీజేపీలో చేర్చుకోబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో జగన్ ఓటమికి అమరావతి ఉద్యమం కూడా ఓ కారణమని అభిప్రాయపడ్డారు. రాజధానిని తరలించాలని చూసిన జగన్ కు ప్రజలే బుద్ధిచెప్పారని అన్నారు.

## పోలీస్ కస్టడీలో నాపై హత్యాయత్నం

**- గుంటూరు ఎస్పీకి రఘురామ ఫిర్యాదు**



గుంటూరు: వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై జరిగిన కస్టోడియల్ హింస పై మాజీ ఎంపీ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు గుంటూరు ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీస్ కస్టడీలో తనపై హత్యాయత్నం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ఘటనకు సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్, ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, అప్పటి సీఐడీ అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్ బాధ్యులని తెలిపారు. అలాగే, తన గాయాలపై గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి కోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శిస్తే చంపేస్తానని సునీల్‌కుమార్ బెదిరించారని తెలిపారు. తన ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.

## కీలక ఫైళ్లు మాయం చేస్తున్నారు

**- సమగ్ర దర్యాప్తు జరిపించాలని సీపీఐ రామకృష్ణ డిమాండ్**



అమరావతి: ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక ఫైళ్లు మాయం కావటంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం, ఎక్సయిజ్, గనుల శాఖల్లో భారీ కుంభ కోణాలు జరిగాయన్నారు. అవినీతి, అక్రమాలపై వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్నారన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తున్న తరుణంలో భారీస్థాయిలో అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చిన శాఖల్లో కీలక ఫైళ్లు మాయం కావటం ఆందోళనకరమన్నారు. దీనిపై విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రామకృష్ణ కోరారు.

# ఒక్కో టీచర్ బదిలీకి రూ.3 నుంచి 6 లక్షలు వసూలు

**మాజీ మంత్రి బొత్సపై విచారణ జరిపించాలని ఏసీబీకి వర్ల రామయ్య ఫిర్యాదు**

- రూ.60 కోట్ల మేర అవినీతి
- సహకరించిన అధికారులు, కమిషనరేట్ కీలక అధికారి
- బదిలీల్లో అవకతవకలపై విచారించి చర్యలు తీసుకోవాలి
- అవినీతికి పాల్పడిన వారందరూ జైలుకెళ్లక తప్పదు



అమరావతి(చైతన్యరథం): టీచర్ల బదిలీలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బదిలీల పేరుతో కోట్లు దండుకున్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆయన పీఏ, సహకరించిన అధికారులపై విచారణ చేపట్టి అరెస్ట్ చేయాలన్నారు. ఈ మేరకు సోమవారం ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ... గతనెల 13న జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైసీపీని ఛీ కొట్టి టీడీపీ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన,ఆయన పేషీలోని అధికారులు, కమిషన్ కార్యాలయ ఉద్యోగులు బదిలీల పేరుతో ఒక్కొక్క టీచర్ నుండి మూడు నుండి ఆరు లక్షల వరకు వసూళ్లకు పాల్పడి దాదాపు 60కోట్ల రూపాయలు దండు కున్నారు. బిడ్డలకు చదువు చెప్పి భావి భారత పౌరులుగా తీర్చి దిద్ది, నీతి, అవినీతికి తేడాలు తెలియజేసి సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సైతం మోసం చేయడం సిగ్గుచేటని వర్ల రామయ్య దుయ్యబట్టారు.

### ఇంత దోపిడీనా?

జగన్ రెడ్డి పాల్పడిన కుంభకోణాలతో పోలిస్తే ఇది పెద్దది కాకపోవచ్చు కానీ..విద్యాశాఖలో ఇంత దోపిడీ ఎప్పుడూ జరగలేదు. టీచర్లు లబోదిబోమంటున్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక కూడా లంచాలు తీసుకుని టీచర్లను బదిలీ చేసి, ఎన్నికలు అయ్యాక కొత్త స్థానాల్లో చేరాలని చెప్పారు. ఎన్నికలు అయ్యాక కొత్త గవర్నమెంట్ వచ్చి, టీచర్ల బదిలీల్లో అవినీతి జరిగినట్లు గుర్తిం చింది. దీంతో టీచర్ల బదిలీలు నిలిచిపోయాయి. ఇప్పుడు టీచర్లు గగ్గోలు పెడుతున్నారు. బదిలీల పేరుతో మోసపోయిన దాదాపు 1600 మంది టీచర్లు ఇప్పుడు వారి నుండి దోచుకున్న మంత్రి, మంత్రి పీఏ, కమిషనరేట్‌లో కీలకమైన అధికారి ఇళ్లపై దాదాపు దాడి చేసే పరిస్థితి వచ్చిందని వర్ల అన్నారు.

### జైలుకు వెళ్లక తప్పదు

ఆ కుంభకోణంపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరేందుకు ఏసీబీ డీజీ కార్యాలయానికి వచ్చాం. కానీ ఆయన లేరు. ఏసీబీ ఎస్పీ రవి ప్రకాశ్ మా ఫిర్యాదు తీసుకుని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బదిలీలు జరిగిన టీచర్లను ఒక్కొక్కరిని విచారిస్తే వాళ్లే మాజీ మంత్రి బొత్స, అయన పీఏ, కమిషనరేట్ లోని కీలక అధికారి బాగోతం బయటపెడతారు. ఈ విచారణకు పెద్ద అధికారులు కూడా అవసరంలేదు ఒక ఎస్సై సరిపోతాడు. వారం రోజుల్లో బొత్స సంగతి తేలిపోతుంది.టూరిజం శాఖలో అవినీతిపై కూడా ఫిర్యాదు చేస్తాం.

మంత్రులుగా ఉండి అవినీతికి పాల్పడిన వారందరూ జైలుకు వెళ్లకతప్పదు. అవినీతికి పాల్పడిన ఏ మంత్రినీ వదిలేది. లేదు. మహిళామంత్రైనా సరే జైలుకు పోవాల్సిందే. అన్ని బయటకు వస్తాయి.. ఈ అవినీతి తెలిసే రాష్ట్ర ప్రజలు వైసీపీ నేతలను తరిమి తరిమి కొట్టారు. చట్టపరిధిలో దర్యాప్తు జరుగుతుంది. ఏసీబీ, సీఐడీ లు వైసీపీలో లాగా పనిచేయవు. అవినీతి రుజువైై వైసీపీ నేతలు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

ఫిర్యాదుచేసిన వారిలో టీడీపీ అధికార ప్రతినిధి షేక్ రఫీ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు,రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడుకోదూరి అఖిల్, విజయవాడ కార్పొరేటర్ మల్లికార్జున్‌రావు,పార్టీ నాయకుడు వల్లూరి కిరణ్, తదితరులు ఉన్నారు.

# ప్లేటు ఫిరాయించిన స్వరూపానందేంద్ర!

**- విశాఖలో భూములు కాపాడుకునేందుకేనని విమర్శలు**

విశాఖ: శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి ప్లేటు ఫిరాయించారు. ఇన్నాళ్లూ జగన్‌రెడ్డికి రాజగురువు మాదిరిగా వ్యవహరించిన ఆయన ఉన్నట్లుండి మాట మార్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలోనే ఏపీ అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. గతంలో జగన్ రెడ్డి ముప్పై ఏళ్లు సీఎంగా ఉంటారని.. ముద్దులు పెట్టుకుని మరీ ప్రకటించిన స్వరూపానంద ఎన్నికలకు ముందు జగన్ మరోసారి గెలవాలని యాగాలు కూడా చేశారు. రాజకీయ వ్యాఖ్యలు కూడా చేస్తూ చాలా సార్లు వివాదాస్పదమయ్యారు. దానికి తగ్గ ప్రతిఫలాన్ని గత ప్రభుత్వం నుంచి పొందారు. విశాఖలో శారదాపీఠం పెద్ద ఎత్తున భూముల్ని పొందింది. ఇప్పుడు వైసీపీ తుడిచి పెట్టుకుపోయే సరికి ఆయన మాట మార్చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద దిక్కు చంద్రబాబు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు హయాంలోనే ఏపీ అభివృద్ధి జరుగుతుందని చెప్పుకొచ్చారు. చంద్రబాబు సింహలగ్నంలో 11.27 గంటలకు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.. ఇది శుభలగ్నమన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వున్న ఏపీని చంద్రబాబు ఆదుకుంటారని ఆశిస్తున్నాను.. ఏపీ రాజధానిగా తీర్చిదిద్దే అమరావతిలో మా పీఠానికి స్థలం వుంది. అక్కడ పీఠాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు..పవన్ కళ్యాణ్ హయాంలో దేవాదాయ శాఖ అభివృద్ధి చెందుతుందన్నారు.

ప్రజలకు నచ్చే విధంగా పరిపాలన చేయాలని ఆశీర్వదిస్తున్నానన్నారు. ప్రమాణ స్వీకారం రోజున అంధ్ర రాష్ట్రం బాగుండాలని కోరుతూ తాము కూడా యాగాలు చేస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజలు బాగుండాలనేది తమ ఆకాంక్ష అని, చంద్రబాబు పరిపాలన అనుభవం కలిగిన వ్యక్తి అని, కేంద్రంలో మంచి సంబంధాలు కలిగి ఉన్నారని ఆయన అన్నారు. తాను టీడీపీకి, చంద్రబాబుకు వ్యతిరేకం కాదని, గతంలో చంద్రబాబు హయాంలో మురళీమోహన్ గెలవాలని రాజమండ్రిలో భారీ అధ్యాత్మిక కార్యక్రమం పెట్టానన్నారు. శారదా పీఠం ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని చెప్పుకొచ్చారు. స్వరూపానంద ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంతో అంటకాగుతారు. అయితే వైసీపీకి, ఆ పార్టీ అధినేతకు తానే రాజగురువు అన్నట్లుగా వ్యవహరించి ఇప్పుడు బోల్తా పడ్డారు. విశాఖలో శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం కేటాయించిన భూములను కాపాడుకునేందుకు స్వరూపానందేంద్ర కొత్త నాటకం ప్రారంభించారనే విమర్శలు వస్తున్నాయి.

# స్వామి ముసుగులో భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు

**- స్వరూపానందేంద్రపై శ్రీనివాసానంద సరస్వతి ధ్వజం**

అమరావతి: కాషాయం ముసుగులో హిందుత్వానికి కళంకం తెచ్చిపెట్టిన పీఠంగా విశాఖ శారదా పీఠం చరిత్రలో నిలిచిపోతుందని స్వరూపానందేంద్ర సరస్వతిపై ఏపీ సాధు పరిషత్ నేత శ్రీనివాసానంద సరస్వతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో దేవాలయాల మీద, పూజారుల మీద దాడులు జరిగితే ఏనాడూ స్పందించని స్వరూపానందేంద్ర ఇప్పుడు తన భూముల కోసమే హడావుడిగా మీడియా ముందుకు వచ్చాడని దుయ్యబట్టారు.తిరుమల పవిత్రత మంటగలిసినా నోరు విప్పలేదన్నారు. ఇప్పటికే హిందువులందరూ స్వరూపానందేంద్రను చీదరించుకుని, హిందూ ధర్మానికి ద్రోహి అంటున్నారు. ఈయన ఒక స్వామి కాదు...ఒక వ్యాపారస్తుడిగా,ఒక భూకబ్జాదారుడిగా,సెటిల్మెంట్లుచేసుకునే వ్యక్తిగా.. హిందూ సమాజం ఈయనను అసహ్యించుకుంటోంది. జగన్ మోహన్‌రెడ్డికి అమ్ముడు పోయిన మీరు.... ఇప్పుడు ఈ రాష్ట్రంలో మీ ఆటలు సాగవని, మీ మధ్యవర్తిత్వాలు ఇక జరగవని, మీ లాభార్జనకు ఉపయోగపడే సెటిల్మెంట్లు ఇక ఉండవని... ఇప్పుడు మీడియా ముందుకొచ్చి కొత్తగా కూనిరాగాలు తీస్తున్నారు. ఎవరికి తెలియదు మీ నిజస్వరూపం? ఇక నీ పని అయిపోయింది. ఇవాళొచ్చి కొత్త కొత్త మాటలు మాట్లాడి సానుభూతి పొందాలని చూస్తే ఎవరు నమ్ముతారు. ఓ ప్రభుత్వాన్ని తిడతావు, ఓ ప్రభుత్వాన్ని ఆకాశానికెత్తేస్తావు, మంత్రులను రప్పించుకుంటావు...బ్లాక్ మెయిలింగ్ చేస్తావు, రకరకాల కుయుక్తులకు పాల్పడతావు... ఆ అవినీతి సొమ్ముతో ఉపన్యాసాలు చెబుతుంటావు.

ఈ శరీరం అశాశ్వతం అంటూ అందరికీ హితబోధ చేస్తుంటావు... మరి నువ్వేమైనా ఈ వందల కోట్లు మోసుకుని వెళతావా? ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకో... తప్పులు సరిదిద్దుకుని సక్రమ మార్గంలో నడిస్తే హిందూ సమాజం నిన్ను క్షమిస్తుంది. కానీ, పశ్చాత్తాపం లేకుండా, తప్పు మీద తప్పు చేస్తూ, వాటిని కప్పిపుచ్చుకుంటూ... ఇవాళేదో చంద్రబాబునాయుడి మీద ప్రేమ ఉన్నట్టు మాట్లాడుతున్నారని శ్రీనివాసానంద సరస్వతి ధ్వజమెత్తారు.

# ముగిసిన గౌరినాథ్ చౌదరి అంత్యక్రియలు

**హాజరైన టీడీపీ నాయకులు... పార్టీ అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు హామీ**

కర్నూలు (చైతన్యరథం): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో టీడీపీ నేత గౌరీనాథ్ చౌదరిని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దారుణంగా హత్య చేశారు. బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో గౌరీనాథ్ చౌదరిపై ప్రత్యర్థులు వేట కొడవళ్లతో దాడికి పాల్పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం గౌరినాథ్ చౌదరి అంత్యక్రియలను పార్టీ శ్రేణులు అశ్రు నయనాల మధ్య నిర్వహించారు. కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ.శ్యామ్ కుమార్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు కె.మీనాక్షి నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎర్రసాని నాగేశ్వరరావు యాదవ్, కె.ఇ.రుద్ర ఫణిగౌడ్ మొదలగు వారితో పాటు స్థానిక నాయకులు హాజరై పార్టీ పతాకాన్ని గౌరినాథ్ చౌదరిపై ఉంచి శ్రధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని పార్టీ అధినేత



దృష్టికి తీసుకొనివెళ్ళి పార్టీ పరంగా అన్ని విధాలా సహాయం అందజేస్తామని భరోసా కల్పించారు.

# చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన పరిటాల సునీత, శ్రీరామ్

రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గం లాంటి సమస్యాత్మక ప్రాంతంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని మంచి విజయం సాధించారని.. టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల సునీతను అభినందించారు. కరకట్ట వద్ద నివాసంలో చంద్రబాబు, భువనేశ్వరి, లోకేష్ లను వేర్వేరుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కలిసారు. పుష్పగుచ్చాలు అందజేసి తమకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నియోజకవర్గంలో మంచి మెజార్టీ సాధించారని అభినందించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేద్దామన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరిటాల సునీతను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో బాగా కష్టపడి విజయం సాధించారని



భువనేశ్వరి అభినందించారు.

# జగన్ ముఠా మింగిన ప్రతి పైసా కక్కిస్తాం

*- హెచ్చరించిన టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు*

వినుకొండ (చైతన్యరథం): అయిదేళ్లుగా అడ్డూఅదుపు లేని దోపిడీతో జగన్‌రెడ్డి ముఠా మింగిన ప్రతిపైసా కక్కించి తీరతామని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. అప్పటి వరకు తాడేపల్లి నుంచి బయటకు దారి తీసే ప్రతిమార్గంలో పోలీసులు నిశితంగా నిఘా పెట్టాలని సూచించారు. తాడేపల్లిప్యాలెస్, చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వైసీపీ దొంగలు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారన్న సమాచారం నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరన్నారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇసుక, మద్యం సహా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి, అక్రమాలపై సరైన రీతిలో విచారణలు జరిపించాలని ముఖ్యమంత్రిగా ప్రమా ణస్వీకారం చేయబోతున్న చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. జ్యూడిషియల్ కమిషన్లు, ప్రత్యేకదర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి అందర్నీ బోనులో నిలబెట్టలని కోరారు. మరీ ముఖ్యంగా సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి సొంతపత్రికకు వందల కోట్ల ప్రకటనలు, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా ఐప్యాక్, అనుకూ ల మీడియా సంస్థలు, వ్యక్తులకు అక్రమంగా మళ్లించిన వందల కోట్ల రూపాయల లావాదేవీలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని జీవీ ఆంజనేయులు కోరారు.



# సొంత నిధులతో కట్టలేరు సప్లై కాలువ పనులు చేపట్టిన కొలికపూడి

**- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ రైతులు**

తిరువూరు (చైతన్యరథం) : తన సొంత నిధులతో ప్రారంభిస్తున్న కాలువ వల్ల దాదాపు ఏడు చెరువుల క్రింద ఉన్న రైతులకు ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు పలువురు రైతులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం నియోజకవర్గంలోని కట్టలేరు సప్లై కాలువ పూడిక పనులను కొలకపూడి శ్రీనివాస్ పరిశీలించారు. అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దాదాపుగా 2400 ఎకరాల రైతులకు సాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందనే కాలువ పూడిక తీత పనులు ప్రారంభించామని కొలికపూడి వెల్లడించారు. అనంతరం స్థానికంగా ఫుట్ పాత్ వద్ద పండ్లు అమ్ముకునే చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలుకరించి వ్యాపారం ఎలా జరుగుతుందో ఆరా తీస్తూ... వారి సమస్యలను తెలుసుకుని స్వీట్ బాక్సులను కొలికపూడి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.



# రామోజీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి

*వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం డిమాండ్ - అక్షర యోధుడికి ఎన్ఆర్ఐల ఘన నివాళి*



(వాషింగ్టన్ డీసీ): రామోజీకి భారతరత్న ఇచ్చి గౌరవించాలి. అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం మరియు తానా సంయుక్తంగా ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల నివాళులు అర్పించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు కృష్ణ లాం మాట్లాడుతూ.. అక్షరాన్ని ఆయుధంగా మలిచి, సమాజాన్ని చైతన్యపరచి ప్రశ్నించే, పోరాడేతత్వాలను బోధించారు. ప్రతి అక్షరాన్ని ప్రజాపక్షం చేసి అరాచక, నిరంకుశ శక్తులపై అలుపెరుగని పోరాటం చేసి ఒక చారిత్రక విజయాన్ని అందించారని కొనియాడారు. గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. అనేక రంగాల్లో చారిత్రక విజయాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన రామోజీరావు, ఎన్టీఆర్ లకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతి పేరు పెట్టడం వెనుక ఆయన ప్రేరణ ఉంది. అమరావతే రాజధాని అంటూ రైతులు చేపట్టిన ఉద్యమానికి తన కలాన్ని, గళాన్ని వినిపించి బాసటగా నిలిచారు. రామోజీ, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలను రాజధాని నడిబొడ్డులో పెట్టాలి, ఒక ప్రాంతానికి రామోజీరావు పేరు పెట్టాలని తీర్మానించారు. తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ చింతా మాట్లాడుతూ... రామోజీరావు తెలుగువారు కావటం మనందరికీ గర్వ కారణం. కాలుమోపిన ప్రతి రంగంలో ఆయన విజయ సూత్రం కృషి, క్రమశిక్షణతో కూడిన కార్యాచరణ అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని భాను మాగులూరి సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో సురేఖ చనుమోలు, శ్రీనివాస్ చావలి, రమాకాంత్ కోయ, సుధీర్ కొమ్మి, రవి అడుసుమిల్లి, సుశాంత్ మన్నే, ఉమాకాంత్, చక్రవర్తి పయ్యావుల, రమేష్ అవిర్నేని, వీర్రాజు, సీతారామారావు, రమేష్ గుత్తా, మురళి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన మన్నవ మోహనకృష్ణ యువసేన**



గుంటూరు (చైతన్యరథం): బసవరామతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా, హిందూపురం ఎమ్మెల్యేగా , సినీ నటుడుగా విశిష్ట సేవలందిస్తున్న నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో తాను సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. సోమవారం నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని మన్నవ మోహనకృష్ణ యువసేన ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం మోహనకృష్ణ కార్యాలయంలో అభిమానులు కేక్ కట్ చేసి బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ... 'నందమూరి బాలకృష్ణ అంటే బాక్సాఫీస్‌కు బాస్. కంటి చూపుతోనే రికార్డులు తిరగి రాయగల సత్తా ఉన్న నటుడు. నైజాం, సీడెడ్, ఆంధ్ర ఏ సెంటరైనా బాలయ్య దిగనంత వరకే. ఒక్కసారి ఆయన అడుగెడితే హిస్టరీ రిపీట్ అవ్వాల్సిందే. నందమూరి వంశం నుంచి తెరంగేట్రం చేసి సుమారు 48ఏళ్లకు పైగా అగ్రస్థాయి నటుడిగా రాణిస్తున్నారు బాలయ్యబాబు... సినీ వినీలాకాశంలో స్టార్ ఉన్న బాలకృష్ణ రాజకీయాల్లో సైతం హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ నందు ఎంతో మందికి వైద్యాన్ని అందించి ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచిన వ్యక్తి బాలయ్య' అని మన్నవ మోహనకృష్ణ కొనియాడారు. సినీ రంగంలో, సేవా రంగంలో, రాజకీయ రంగంలో నందమూరి బాలకృష్ణ జైత్రయాత్ర ఇలానే కొనసాగాలని, తిరుగులేని ప్రజాదరణతో నిండునూరేళ్ళు ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని మన్నవ మోహన కృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై బాలయ్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబు కోసం క్రిస్టియన్ల ప్రార్థనలు చేయండి

**క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సుసేన్ దేవ్ కుమార్**



నూజివీడు (చైతన్యరథం): ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం ఎంతో శ్రమించిన క్రిస్టియన్లు చంద్రబాబు ప్రమాణ స్వీకారం, మంచి పరిపాలన కోసం ప్రార్థనలు చేయాలని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సుసేన్ దేవ్ కుమార్ ఓ ప్రకటనలో కోరారు. క్రిస్టియన్ ఓట్లు తన పేటెంట్ అని భావించిన జగన్ రెడ్డికి ప్రభువు మంచి తీర్పు తీర్చాడని ఎద్దేవా చేశాడు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో క్రిస్టియన్ మైనారిటీలు అన్ని విధాల నష్టపోయారని, చంద్రబాబు నాయుడి అధినాయకత్వంలో ఆ నష్ట నివారణ చర్యలు త్వరలోనే చేపడుతామనే ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అనేక పథకాలను ప్రవేశ పెట్టారు. ఉమ్మడి ఏపీలో క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమం కోసం వై.ఎస్ కేటాయించింది కేవలం రూ.458 కోట్లు మాత్రమే అయితే..లోటు బడ్జెట్ లో సైతం కేవలం 13 జిల్లాల నవ్యాంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు క్రిస్టియన్ మైనారిటీల రూ.3450 కోట్లు కేటాయించి ఖర్చు చేశారని.. దీన్ని బట్టి మైనారిటీల సంక్షేమంపై ఎవరికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవాలన్నారు. దళిత క్రైస్తవులు మతం మారినా వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులలో ఎలాంటి మార్పు లేదని గుర్తించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించి ఎస్సీ జాబితాలో చేర్చాలని చంద్రబాబు నాయుడు క్రిస్టియన్లకు బాసటగా నిలిచారు. చర్చీల మరమత్తులకు, నిర్మాణాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఇందుకోసం 52.34 కోట్లు ఖర్చు చేశారు. వీటన్నిటి జగన్ రెడ్డి నిర్లక్ష్యంగా నిలిపివేశారని కూటమి ప్రభుత్వంలో జగన్‌రెడ్డి నిలిపివేసిన అన్ని పథకాలన్నింటిని పునరుద్ధరించుకుందామని అన్నారు. ప్రజలందరూ సుభీక్షంగా ఉండేలా చంద్రబాబు నాయుడు రాబోయే ఐదేళ్లు రాష్ట్రానికి మంచి పాలన అందించేలా క్రిస్టియన్లు ప్రార్థనలు చేయాలని కోరారు. రేపు జరగనున్న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి క్రిస్టియన్లు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# మహిళల స్వావలంబన చంద్రబాబుతోనే సాధ్యం

**- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




గుంటూరు (చైతన్యరథం): మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీ సాధ్యమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో టీడీపీ అభ్యర్థిగా గళ్ళా మాధవి 51,000పై మెజారిటీతో గెలిచిన సందర్భముగా మహిళలు విజయోత్సవ వేడుకల సభ నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... విజయోత్సవ వేడుకల్లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది. చంద్రబాబు పేరు ఎత్తగానే ఆయన చేసిన అభివృద్ధి ఐటీఈ గవర్నమెంట్ సంస్కరణలో కాదు సమాజంలో మహిళలు ఎదగడానికి చేసిన కృషి గుర్తొస్తుంది. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి, మద్యపానం నిషేధం అమలు చేసారు. ఎన్టీఆర్ హయాంలో ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు మహిళా కమిషన్ తీసుకొచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహాశక్తి కార్యక్రమాన్ని తీసుకురావడం చారిత్రక నిర్ణయం. మహిళలు ఎదగడానికి చంద్రబాబు ఎన్నో పథకాల శ్రీకారం చుట్టారన్నారు.

## చంద్రబాబు సంకల్పంతోనే అమరావతికి మంచిరోజులు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట చైతన్యరథం: చంద్రబాబు సంకల్ప బలంతోనే అమరావతికి తిరిగి మంచి రోజులు వచ్చాయని, ఆంధ్రప్రజలు అందరి కలల రాజధాని నిర్మాణం అతిత్వర లోనే పూర్తవుతుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అమరావతి పూర్వవైభవం దిశగా ప్రస్తుతం మొదలైన పనులు రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో పట్టాలెక్కనున్నాయని ఆయన స్పష్టం చేశారు. నవ నగరాలతో నాడు రైతులకు చంద్రబాబు సీఆర్డీఏ తరఫున ఏం వాగ్దానం చేశారో అంతకు మించిన స్థాయిలో అమరావతి 2.0ను సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కూటమి ఘనవిజయం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార ఏర్పాట్లు నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో పనుల్లో కదలిక సందర్భంగా ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రత్తిపాటి. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, మండలాలలోని 29 గ్రామల పరిధిలో 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎక్కడ ఏం నిర్మించాలనేది సీఆర్డీఏ బృహత్ ప్రణాళికలో స్పష్టంగా ఉందన్న ఆయన... వాటన్నింటి పూర్తితో దేశంలో అతి పెద్ద మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా సీఆర్డీఏ సరికొత్త చరిత్రను లిఖించబోతుందన్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని మించిన అవకాశాల స్వర్గంగా అమరావతి సిద్ధం కానుందన్నారు. ఇదే విషయాన్ని ప్రతిష్ఠాత్మక ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ మాగజీన్‌లోనూ ప్రస్తావించారని, ప్రపంచం లోనే అత్యంత ఉత్తమమైన 6 భవిష్యత్ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలవబోతుందని అందులో పేర్కొన్నారన్నారు. అయిదేళ్ల వైకాపా, జగన్ గ్రహణం తర్వాత ఇవాళ రాజధాని ప్రాంతం ఆ కలలన్నింటికీ కొత్తరెక్కలు వచ్చాయంటే అందుకు కారణం చంద్రబాబే అన్నారు ప్రత్తిపాటి. మహోద్యమంగా సాగిన అమరావతి రైతుల ఉద్యమంలో కూడా వారంతా జగన్ పోవాలి, తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాజధాని పూర్తవుతుందని వేయి దేవుళ్లను మొక్కారన్నారు. వారి ప్రార్థనలు, అమరావతి శంకుస్థాపన సందర్భంగా చంద్రబాబు తీసుకున్న సంకల్పబలంతోనే ఈరోజు అమరావతి మళ్లీ సగౌరవంగా నిలబడబోతోందని ఆనం దం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు.

# తిరుమలలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా తిరుమలలోని అఖిలాండం దగ్గర 664 కొబ్బరికాయలు కొట్టి, 5 కిలోల కర్పూరం వెలిగించి పూజలు నిర్వహించి బాలయ్య సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి అని వెంకటేశ్వర్లు స్వామిని ప్రార్థించారు టీటీడీ ఎక్స్‌పోర్ట్ మెంబర్ ఎన్టీఆర్ రాజు, కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. "ఎన్టీఆర్ రాజు గారి కొడుకుగా నందమూరి అభిమానిగా నాకు చాలా గౌరవం లభించింది. నేడు నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా మా కుటుంబం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. నందమూరి బాలకృష్ణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలి అని ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలి, ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారందరికీ సేవా కార్యక్రమాలు చేయాలని అని ఆయన ఏ పని చేసిన విజయవంతం కావాలి అని ఆ శ్రీవారిని కోరుకుంటున్నాను, ఆయన పుట్టినరోజు మాకు ఒక పండగ లాంటిది" అని చెప్పారు.

# సమష్టి కృషితోనే ఎన్డీయే కూటమి విజయం

**- టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి సమిష్టి కృషితోనే ఘన విజయం సాధించగలిగామని రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గన్నవరం ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మచిలీపట్నం పార్లమెంట్ ఎన్డీయే కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఘనవిజయం సాధించిన సందర్భంగా టీడీపీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విజయోత్సవ సభలో రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గడచిన ఐదు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం సమాజంలోని అన్నివర్గాలను చిత్రహింసలకు గురిచేసి విధ్వంసక పరిపాలన చేసిందని, దీనికి ప్రతిగా ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించి సరైన గుణపాఠం నేర్పించారని అన్నారు. రాబోయే ఈ ఐదు సంవత్సరాలలో గన్నవరం నియోజకవర్గంలో శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అభివృద్ధి బాటలో నియోజకవర్గాన్ని అగ్ర బాటలో ఉంచటం ఖాయం అన్నారు.

రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన ఆదేశాలు మేరకు గన్నవరం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గా యార్లగడ్డ విజయానికి అవిశ్రాంతంగా కృషి చేసి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులుగా, రైతులకు రూ.960 కోట్ల పెండింగ్ బిల్లులు జమకాటంలో కీలక పాత్ర పోషించిన పని రాక్షసుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ను సభా ముఖంగా హర్షధ్వానాల మధ్య అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర తెలుగు రైతు కార్యవర్గ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ మాట్లాడుతూ. రంగన్న గూడెం గ్రామపంచాయతీలో 2,300 ఓట్లు తక్కువ పోలింగ్ లోనే వైసీపీపై 15% వ్యత్యాసంతో 380 ఓట్ల మెజార్టీ సాధించటం చాలా గొప్ప విషయం అన్నారు. ఇదే సమావేశంలో రంగన్న గూడెం గ్రామపంచాయతీలో భారీ మెజార్టీ సాధించడానికి విశేషంగా కృషిచేసిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్ తదితరులను దుసాలువాలతో ఘనంగా సత్కరించి పూల బొకేలు అందజేశారు. ఈ విజయోత్సవ సభలో కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నెపల్లి సూరిబాబు,వీరపల్లి సర్పంచ్ పిల్లా అనిత, రంగన్న గూడెం ఉపసర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కలపాల సూర్యనారాయణ తదితరులు ప్రసంగించి రంగన్నగూడెం కూటమి శ్రేణులకు అభినందనలు తెలియజేశారు.

# మా బాలయ్య రియల్ లెజెండ్

**- టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు**



నెల్లూరు (చైతన్యరథం): బాలయ్య అంటే మాస్... మాస్ అంటే బాలయ్య... నందమూరి బాలకృష్ణ రీల్ లెజెండ్ కాదు రియల్ లెజెండ్ అని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. సోమవారం బాలయ్య 64వ జన్మదినం సందర్భంగా నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు ఆధ్వర్యంలో నందమూరి అభిమానులతో కలిసి టీడీపీ నేతలు ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... నందమూరి వారసుడిగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నటసింహంగా బాలకృష్ణ మంచిగుర్తింపు సాధించుకున్నారు. ఆయనను అభిమానులంతా ప్రేమగా బాలయ్య, ఎన్‌బీకే అని పిలుచుకుంటారు. ఒకవైపు హీరోగా, మరోవైపు రాజకీయ నాయకుడిగా ఎన్నో విజయాలను అందుకున్నారు బాలకృష్ణ. ఎంతోమంది పేదలకు క్యాన్సర్ వైద్యాన్ని అందిస్తూ వేలమంది ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. తండ్రి నుంచి సేవాగుణాన్ని పునికిపుచ్చుకున్న బాలయ్య మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రితో హిందూపురంలో ఎన్నో సేవకార్యక్రమాలు చేపట్టిన బాలయ్య వాటిని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాధించిన రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో బాలయ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా హిందూపురంలో బాలయ్యకు అఖండ మెజారిటీ అందించిన అక్కడి ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ గణేష్ కుమార్, ఎనికిపాటి చెంగయ్య, కల్వకుంట బాస్కర్, రెహమాన్ మహంకాళి వెంకట రమణయ్య, సిద్ధకళాచారి, సీమకుర్తి వెంకటేశ్వర్లు, మునిశేఖర్, పద్మాబాయి, కంచి కృష్ణ, సునీత, వీరమల్లు చంద్ర, మునికృష్ణ, ఆర్మాట్ శ్రీనివాసులు, రాధాకృష్ణ, సారిక, ఏజాజ్, పిల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్మోహన్ నాయుడుకి పౌర విమానయానం

- పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లు
- మోదీ కేబినెట్ 3.0లో మంత్రులకు శాఖలు కేటాయింపు
- సీనియర్ మంత్రులకే పాత శాఖలనే కొనసాగించిన మోదీ
- కీలక శాఖలన్నీ బీజేపీ వద్దే!



న్యూఢిల్లీ: మోదీ 3.0 కేబినెట్‌లో మంత్రులకు శాఖలను కేటాయించారు. మంత్రులకు కేటాయించిన శాఖల వివారాలతో జాబితాను సోమవారం రాత్రి రాష్ట్రపతిభవన్ అధికారులు విడుదల చేశారు. ప్రధాన మోదీ తోపాటు 71 మంది మంత్రులు శనివారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా 36 మంది సహాయ మంత్రులు, మరో ఐదురుగు స్వయంప్రతిపత్తి కల్గిన సహాయ మంత్రులుగా ఉన్నారు. ముఖ్యమైన శాఖలను మోదీ బీజేపీకి చెందిన సీనియర్ మంత్రులకే కేటాయించారు. కాగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదుగురు ఈసారి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. వారిలో కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పౌరవిమానయాన శాఖ, పెమ్మసాని చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లు, బీజేపీ ఎంపీ శ్రీనివాసవర్మకు భారీపరిశ్రమలు, ఉక్కు శాఖ, కిషన్‌రెడ్డికి బొగ్గు, గనులు శాఖ, బండి సంజయ్‌కుమార్‌కు హోంశాఖ సహాయ మంత్రి పదవి దక్కింది. ప్రధాని మోదీ వద్ద సిబ్బంది వ్యవహారాలు, పబ్లిక్ గ్రీవెన్స్, అణుశక్తి, అంతరిక్షం, కీలక విధాన సంబంధిత అంశాలతోపాటు మంత్రులకు కేటాయించని ఇతర శాఖలన్నీ ఉన్నాయి.

## మోదీ 3.0 మంత్రివర్గంలో శాఖల కేటాయింపు

1. రాజ్‌నాథ్ సింగ్ - రక్షణ శాఖ
2. అమిత్ షా - హోం మంత్రిత్వ, సహకార శాఖ
3. నితిన్ గడ్కరీ - రోడ్లు, జాతీయ రహదారులు
4. జగత్ ప్రకాశ్ నడ్డా - ఆరోగ్య, సంక్షేమంబీ రసాయనాలు, ఎరువులు
5. శివరాజ్ సింగ్ చౌహాన్ - వ్యవసాయం, రైతు సంక్షేమంబీ గ్రామీణాభివృద్ధి
6. నిర్మలా సీతారామన్- అర్థికంబీ కార్పొరేట్ వ్యవహారాలు
7. సుబ్రహ్మణ్యం జైశంకర్ - విదేశీ వ్యవహారాలు
8. మనోహర్ లాల్ ఖట్టర్ - గృహనిర్మాణ, పట్టణభివృద్ధిబీ విద్యుత్తు
9. హెచ్.డి. కుమారస్వామి - భారీ పరిశ్రమలు, ఉక్కు
10. పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్- వాణిజ్య, పరిశ్రమలు
11. ధర్మేంద్ర ప్రధాన్ - విద్య
12. జీతన్ రామ్ మాంఝి - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
13. రాజీవ్ రంజన్- పంచాయతీరాజ్‌బీ మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ
14. సర్బానంద్ సోనోవాల్ - షిప్పింగ్, పోర్టులు, వాటర్ వేస్
15. వీరేంద్ర కుమార్ - సామాజిక న్యాయం, సాధికారత
16. కింజరాపు రామ్మోహన్ నాయుడు - పౌర విమానయానం
17. ప్రహ్లాద్ వెంకటేష్ జోషి - వినియోగదారుల వ్యవహారాలుబీ ఆహార, ప్రజాపంపిణీబీ నూతన, పునరుత్పాదక ఇంధనం
18. జుయెల్ ఓరం - గిరిజన వ్యవహారాలు
19. గిరిరాజ్ సింగ్ - జౌళి పరిశ్రమ
20. అశ్వినీ వైష్ణవ్ - రైల్వే, సమాచార - ప్రసారాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
21. జ్యోతిరాదిత్య సింధియా - కమ్యూనికేషన్స్, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
22. భూపేంద్ర యాదవ్ - పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు
23. గజేంద్రసింగ్ షెకావత్ - పర్యటక, సాంస్కృతికం
24. అన్నపూర్ణాదేవి - మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
25. కిరణ్ రిజిజు - పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు
26. హర్దీప్ సింగ్ పూరి - పెట్రోలియం, సహజవాయువులు
27. మనసుఖ్ ఎల్. మాండవీయ - కార్మిక, ఉపాధి కల్పన, క్రీడలు - యువజన వ్యవహారాలు
28. గంగాపురం కిషన్ రెడ్డి- బొగ్గు, గనులు
29. చిరాగ్ పాసవాన్- ఆహార శుద్ధి పరిశ్రమలు
30. సి.ఆర్.పాటిల్ - జల్ శక్తి

### సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా)

31. రావ్ ఇంద్రజిత్ సింగ్- గణాంకాలు, కార్యక్రమాల అమలు, సాంస్కృతిక
32. జితేంద్రసింగ్ - శాస్త్ర సాంకేతిక,, భౌగోళిక శాస్త్ర, ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది వ్యహారాలు, పించన్లు, అణు ఇంధనం, అంతరిక్షం
33. అర్జున్ రామ్ మేఘ్ వాల్ - న్యాయం, పార్లమెంటరీ వ్యవహారాలు
34. ప్రతాప్ రావ్ గణపత్‌రావ్ జాదవ్ - అయుష్, ఆరోగ్య - కుటుంబ సంక్షేమం
35. జయంత్ చౌదరి - నైపుణ్యాభివృద్ధి, ఆంత్రపెన్యూర్, విద్య

### సహాయ మంత్రులు

36. జితిన్ ప్రసాద - వాణిజ్య, పరిశ్రమలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
37. శ్రీపాద్ యశో నాయక్ - విద్యుత్తు, కొత్త పునరుత్పాక ఇంధనం
38. పంకజ్ చౌధరి - అర్థికం
39. క్రిషన్ పాల్ - సహకారం
40. రామ్ దాస్ అఠావలె- సామాజిక న్యాయం, సాధికారత
41. రామ్ నాథ్ ఠాకూర్ - వ్యవసాయ, రైతు సంక్షేమం
42. నిత్యానందరాయ్ - హోం
43. అనుప్రియ పటేల్ - ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు - రసాయనాలు
44. వి.సోమన్న- జల్ శక్తి, రైల్వే
45. పెమ్మసాని చంద్రశేఖర్ - గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్
46. ఎస్.పి.సింగ్ బఘేల్ - మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ, పంచాయతీ రాజ్
47. శోభా కరంద్లాజే - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కార్మిక, ఉపాధి
48. కీర్తివర్ధన్ సింగ్ - పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ
49. బీఎల్ వర్మ - వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ, సామాజిక న్యాయం - సాధికారత
50. శాంతను ఠాకూర్ - పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్
51. సురేష్ గోపి - పెట్రోలియం, సహజవాయువులు, పర్యటకం
52. ఎల్.మురుగన్ - సమాచార - ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాలు
53. అజయ్ టమ్టా - రోడ్డు రవాణా, హైవేలు
54. బండి సంజయ్ కుమార్ - హోం
55. కమలేష్ పాశ్వాన్- గ్రామీణాభివృద్ధి
56. భగీరథ్ చౌదరి - వ్యవసాయ, రైతు సంక్షేమం
57. సతీశ్ చంద్రదూబే - బొగ్గు, గనులు
58. సంజయ్ సేఠ్ - రక్షణ
59. రవ్‌నీత్ సింగ్ బిట్టూ - అహార శుద్ధి పరిశ్రమ, రైల్వేలు
60. దుర్గాదాస్ ఉయికె - గిరిజన వ్యవహారాలు
61. రక్షా నిఖిల్ ఖడ్సే - యువజన వ్యవహారాలు - క్రీడలు
62. సుఖాంత మజుందార్ - విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
63. సావిత్రి ఠాకుర్ - మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
64. టోకన్ సాహు - గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు
65. రాజ్ భూషణ్ చౌదరి - జల్ శక్తి
66. భూపతిరాజు శ్రీనివాస వర్మ - భారీ పరిశ్రమలు, ఉక్కు
67. హర్ష్ మల్హోత్రా- కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా - హైవేలు
68. నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా- వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ
69. మురళీధర్ మొహోల్- సహకార, పౌర విమానయానం
70. జార్జ్ కురియన్ - మైనారిటీ వ్యవహారాలు, మత్స్య - పశుసంవర్ధక - డెయిరీ
71. పబిత్ర మార్గరీటా విదేశీ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్

## మోదీ 3.0 తొలి కేబినెట్ భేటీ

### మూడు కోట్ల ఇళ్లు కట్టాలని నిర్ణయం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ... సోమవారం సాయంత్రం తన మంత్రివర్గంతో సమావేశమయ్యారు. లోక్ కల్యాణ్ మార్గ్‌లోని మోదీ నివాసంలో ఈ భేటీ జరిగింది. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నిర్వహించిన ఈ సమావేంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని మంత్రి అవాస్ యోజన కింద 3కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేబినెట్ పచ్చజెండా ఊపింది. మూడోసారి ప్రధానిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ... రైతులకు సంబంధించి పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దీంతో 8.8 కోట్ల మంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందనుంది. కేబినెట్ భేటీకి ముందు పీఎంవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మోదీ... సమయంతో సంబంధం లేకుండా విధులు నిర్వర్తించాలని అక్కడి అధికారులకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి వంద రోజుల ప్రణాళికను మోదీ బృందం ఇప్పటికే సిద్ధం చేసుకున్న సంగతి తెలిసిందే.

## 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు

### షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన రోజుల వ్యవధిలోనే మరోసారి ఎలక్షన్స్‌కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జులై 10న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 10చోట్ల ఎమ్మెల్యేల రాజీనామాలు, మూడుచోట్ల ప్రజాప్రతినిధుల మృతితో బైపోల్స్ అనివార్యమయ్యాయి. జులై 15లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిఉందని ఈసీ వెల్లడించింది. రుపౌలీ (బిహార్, రాయ్‌గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మానిక్‌తలా (పశ్చిమ బెంగాల్), విక్రవాండీ (తమిళనాడు), అమర్‌వాడా (మధ్యప్రదేశ్), బద్రీనాథ్, మంగ్లౌర్ (ఉత్తరాఖండ్), జలంధర్ వెస్ట్ (పంజాబ్), డెహ్రా, హమీర్‌పూర్, నాలాగఢ్ (హిమాచల్ ప్రదేశ్) అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మానిక్‌తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతిచెందగా... మిగతాచోట్ల రాజీనామా చేశారు.

**షెడ్యూల్ వివరాలిలా...**

| | |
|---|---|
| **నోటిఫికేషన్ విడుదల: జూన్ 14** | **ఉపసంహరణ గడువు: జూన్ 26** |
| **నామినేషన్లకు చివరి తేదీ: జూన్ 21** | **పోలింగ్ తేదీ: జులై 10** |
| **నామినేషన్ల పరిశీలన: జూన్ 24** | **ఓట్ల లెక్కింపు: జులై 18** |

## ఆయనకు భలే ఛాన్స్..

### ఎన్నికల్లో ఓడినా.. ఎంపీ కాకపోయినా కేంద్ర మంత్రి పదవి



ఢిల్లీ: ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరిన రవనీత్ సింగ్ బిట్టు ... పంజాబ్‌లో లుథియానా నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. రాజ్యసభలోనూ ఆయన సభ్యుడు కాదు. అయితే అదివారం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం విశేషం. వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020లో శిరోమణి అకాలీదళ్ ఎన్డీయే నుంచి బయటకు వెళ్లిపోవడంతో ఈ ఎన్నికల్లో భాజపా ఒంటరిగా బరిలోకి దిగింది. కమలం పార్టీ నుంచి బరిలోకి దిగిన రవనీత్‌ను పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా ఓడించారు. ఈ ఓటమి తర్వాత కూడా ఆయనపై అగ్రనాయకత్వం విశ్వాసంతో ఉంచింది. పంజాబ్‌లో ప్రభావశీల నేత అని భావిస్తోంది. అంతేగాకుండా అయన ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడు. పంజాబ్ వేర్పాటువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బియాంత్... సీఎంగా ఉన్న సమయంలోనే 'హత్యకు గురయ్యారు. ఆ కుటుంబ వారసుడు కావడం కూడా రవనీత్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి కారణమైందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోపక్క ఖలిస్థానీ సానుభూతిపరులు అమృత్ పాల్ సింగ్, సరబ్‌జీత్ సింగ్ ఖల్సా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. అమృత్‌పాల్ సింగ్ ప్రస్తుతం జైల్లోఉండగా...ఖల్సానేమో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హంతకుడి కుమారుడు కావడం గమనార్హం. ఈ పరిణామాల మధ్య బిట్టుకు ప్రాధాన్యం దక్కింది. ఆయన మోదీ సమామేనికి వచ్చిన తరుణంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్రధాని నివాసానికి వస్తుండగా... ఆయన కారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దాంతో అలస్యంగా వెళ్లకూడదని భావించి... వాహనం దిగి, పరిగెత్తుకుంటూ సమావేశ వేదిక వద్దకు చేరుకోవడం గమనార్హం. దానికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మరోపక్క, కేరళ నుంచి జార్జ్ కురియన్ కూడా పార్లమెంట్ సభ్యుడు కాకపోయినా సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈసారి మంత్రి వర్గంలో ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న రెండో నేత ఆయన. క్రైస్తవ వర్గానికి చేరువ అయ్యేందుకు భాజపా వేసిన ఓ అడుగుగా దీనిని పరిగణిస్తున్నారు.